

నేటి దినపత్రిక

సూర్య

ఉత్తరాంధ్ర

గురువారం
15-2-2024
పేజీలు6

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం

అభ్యర్థులను ఇంకా ప్రకటించని టీడీపీ
విజయనగరం టీడీపీలో ఆశావహుల వైరాగ్యం

-ఎన్నికల దగ్గరపడుతున్నా తేలని టికెట్ల పంచాయితీ
- శంఖారావం యాత్రలో లోకేశ్ ద్రుష్టిలో పడేందుకు నేతల తాపత్రయం- బలప్రదర్శనకు సిద్ధమవుతోన్న ఆశావహులు

గొర్లె సూరిబాబు బ్యూరో
విజయనగరం ఫిబ్రవరి14 మేజర్న్యూస్

ఇంకా ఎంతకాలం ఈ నాన్చుడు....? అభ్యర్థి ఎవరనేది తేల్చేస్తే...ఎవరి పని వారు చేసుకుంటారు కదా....!అంటూ వైరాగ్యం చెందుతున్నారు విజయనగరం జిల్లా టీడీపీ నేతలు. ఒక్కో నియోజకవర్గంలో ఇద్దరు ముగ్గురు ఆశావహులు ఉండమే ఇందుకు కారణం. మరికొన్ని చోట్ల ఇంఛార్జ్ లను మార్పు చేస్తారన్న ప్రచారమూ జరుగుతోంది. ఈ పరిస్థితిల్లో ఎన్నికలు దగ్గరపడుతున్నా...ఇంకా అభ్యర్థులు ఎవరన్నది ప్రకటించపోవడంపై తెలుగు తమ్ముళ్లు అక్రోశం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన శంఖారావం యాత్రలో బలప్రదర్శనకు సిద్ధమవుతున్నారు ఆశావహులు. ఆయన ద్రుష్టిలో పడి...ఎలాగైనా టికెట్టు దక్కించుకోవా లన్న ఆత్రుత వారిలో కనిపిస్తోంది. ఇంతకీ... వారి ప్రయత్నాలు ఫలిస్తాయా.... !?. విజయనగరం జిల్లాలో బరిలో నిలిచే అధికార వైఎస్సార్ పార్టీ అభ్యర్థులపై దాదాపు స్పష్టత వచ్చేసినట్లే. సిట్టింగ్ లకే మళ్లీ టికెట్లు దక్కే అవకాశాలు కనిపిస్తుండగా, ప్రధాన ప్రతిపక్షం టీడీపీలో మాత్రం ఆశావహుల జాబితా చాంతాడంత ఉంది. ఆ యా నియోజకవర్గాల్లో ఇంచార్స్ లను కాదని ఎవరికి వారే స్వయం ప్రకటిత అభ్యర్థులుగా చెలామణి అవుతుండటం, అధిష్టానం నుంచి కూడా ఎటువంటి స్పష్టత రాకపోవడంతో తెలుగు తమ్ముళ్లు తలలు పట్టుకుంటున్నారు. దాదాపు ఐదేళ్ల నుంచి ఖర్చీఫ్ వేసి కూర్చొన్న వారు కొందరైతే....సడెన్ స్టార్ లా వచ్చి.హడావిడి చేసే మరికొందరితో ఆ యా నియోజకవర్గాల్లో గందరగోళ పరిస్థితిలు తలెత్తాయి. ఇంకా ఎంతకాలం ఈ నాన్చుడు... త్వరగా అభ్యర్థులను ప్రకటించేస్తే....ఎన్నికలకు సమాయత్తమయ్యే అవకాశాలుంటాయా కదా అంటూ ఆశావహులతో పాటు పార్టీ కేడర్ కూడా తీవ్ర నిరాశ చెందుతున్నారు. ఇలా నాన్చుతూ ఎన్నికల ముందు అభ్యర్థుల పేర్లు ప్రకటించడం వలన...సమయం చాలక, ప్రజల్లోకి వెళ్లడం కష్టమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు టీడీపీ నేతలు. ఈ నేపథ్యంలో అధిష్టానం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన శంఖారావం యాత్రలో బలప్రదర్శనకు సిద్ధమవుతున్నారు ఆశావహులు. తామేంటో లోకేశ్ ముందు నిరూపించుకొని...టికెట్టు దక్కించుకోవాలన్న ఆత్రుత ఆ యా నేతల్లో కనిపిస్తోంది. దీంతో అందుకు సంబంధించి ఎవరి ఏర్పాట్లు వారు చేసుకుంటున్నారు వాస్తవానికి విజయనగరం జిల్లాలో గత ఎన్నికల్లో వైసీపీ తొమ్మదికి తొమ్మిది స్థానాలను క్లీన్ స్వీప్ చేసేసింది. గడచిన ఐదేళ్లలో పార్టీ మరింత బలపడింది కూడా. ఇప్పటికి కూడా సిట్టింగ్ లు ఆ యా నియోజకవర్గాల్లో స్ట్రాంగ్ గానే ఉన్నారు. వీరిని ఎదుర్కోవాలంటే...టీడీపీ నుంచి బలమైన అభ్యర్థులను దించడమే కాదు...ఇప్పటికే ఆయా మిగతా 2లో

శంఖారావం సభ
అదిరిందయ్యా చంద్ర!

పార్వతీపురం ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్... పార్వతీపురం శంఖారావం సభకు విచ్చేసిన జన సందోహాన్ని చూస్తుంటే ఎప్పుడు ఎన్నికలు వస్తాయా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడుదామా అన్నట్టు ఉత్సాహం కనిపిస్తుందని పోరాటాల పురిటి గడ్డ ఉత్తరాంధ్ర అనేక ఉద్యమాలకు ఉప్పెనగలకు నాంది పలికిన చరిత్ర కన్నుల ముందు కాన వస్తుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఇవ్వగలం సృష్టికర్త నారా లోకేష్ చిలక పలుకులు పలికారు. నారా లోకేష్ శంఖారావం యాత్రలో భాగంగా నాలుగవ రోజు మన్యం జిల్లాలోని పార్వతీపురం, సాలూరు, బొబ్బిలి నియోజకవర్గ కేంద్రాలలో సభలను చేపట్టారు. పార్వతిపురం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ బోనెల విజయచంద్ర అధ్యక్షతన లింగంపేట గ్రామ పరిసరాల్లో శంఖారావం సభ పెద్ద ఎత్తున బుధవారం జనసేన తెలుగు దేశం పార్టీ నేతలు కార్యకర్తలు ఆధ్వర్యంలో చేపట్టారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నారా లోకేష్ ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడుతూ పైడితల్లి అమ్మవారు అల్లూరి సీతారామరాజు పోరాటాల పురిటిగడ్డ విజయనగరం జిల్లా ఆది నుండి తెలుగుదేశం పార్టీకి అండదండలు అందిస్తూ ముందుకు సాగిందని అన్నారు. దురదృష్టవశాత్తు గత ఎన్నికల్లో సీఎం జగన్ రెడ్డికి అధికారం కట్టబెడితే జగన్ అండ్ కో ఉత్తరాంధ్రను ఉర్చుకుపోయారని కనిపించినా చెరువులు కనిపించని ఢీ పట్టా భూములు, కబ్జా మిగతా 2లో

నారా లోకేష్ కితాబు...
-పోరాటాల పురిటి గడ్డ ఉత్తరాంధ్ర
- తెదేపా, జనసేన కూటమికి అధికారం తథ్యం..

వైసీపీలో 'రాజధాని'పై దిద్దుబాటు!

వైవీ వ్యాఖ్యలపై మంత్రి బొత్స కామెంట్-ఉద్యోగుల సమస్యలు తీర్చుతాం
వచ్చే ఎన్నికల్లో మాది ఒంటరి పోరాటం

విశాఖపట్నం,ఫిబ్రవరి 14, మేజర్న్యూస్: అధికార వైసీపీలో నాయకులు ఎవరేం మాట్లాడుతున్నారో కూడా అర్థం కావడం లేదు. పార్టీలో సీనియర్ నేతలుగా వెలగబెడుతున్న వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యల్ని 24గంటలు తిరక్కముందే మంత్రి బొత్స ఖండిరచారు. విశాఖ ఎయిర్పోర్ట్లో మంగళవారం వైవీ మాట్లాడిన వ్యాఖ్యలు అటు సోషల్ మీడియాతో పాటు ఇటు మీడియాలోనూ హాట్ టాపిక్ కావడంతో బుధవారం వెంటనే తూచ్ అంటూ బొత్స సత్యనారాయణ వాటిని సరిచేశారు. ఏపీకి రాజధాని లేదు కాబట్టి మరో రెండేళ్లు హైదరాబాద్నే ఉమ్మడి రాజధానిగా ఉంచాలనే డిమాండ్ను తమ పార్టీ అధ్యక్షులు, సీఎం వైఎస్ జగన్ కేంద్రంతో మాట్లాడతారని వైవీ చెప్పిన మాటల్ని ఏపీ ప్రజలు ఖండిరచారు. ఐదేళ్ల పాటు గాడిదలు కాసి ఇప్పుడు మళ్లీ హైదరాబాద్ ఊసెత్తుతారా అంటూ నెటిజన్లు ఊదరగొడుతున్నారు. దీంతో మంత్రి బొత్స బుధవారం, ఎంపీ ఎంవీవీ స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి రాజధాని తమ పార్టీ విధానమే కాదని మంత్రి బొత్స చెప్పుకొచ్చారు. అనుభవం ఉన్న నేత ఎవరైనా ఉమ్మడి రాజధాని వ్యాఖ్యలు చేస్తారా, 10ఏళ్ల తర్వాత అది ఎలా సాధ్యం అంటూ మంత్రి బొత్స..వైవీ వ్యాఖ్యల్ని ఖండిరచారు.

చంద్రబాబు పారిపోవడం వల్లే

చంద్రబాబు పారిపోయి వచ్చిన కారణంగానే ఇప్పుడు ఏపీకి రాజధాని లేకుండా పోయిందని బొత్స మండిపడ్డారు. రాజధానిపై కన్ఫ్యూజ్ క్రియేట్ చేసి లబ్ధి పొందాల్సిన అవసరం తమ ప్రభుత్వానికి లేదని, ఉమ్మడి రాజధాని తమ పార్టీ విధానం కాదేకాదన్నారు. ఐదేళ్ల ఉమ్మడి రాజధాని మిగతా 2లో

రథసప్తమి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదు-పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి
జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్

శ్రీకాకుళం, ఫిబ్రవరి14, మేజర్న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ సూర్యనారాయణ స్వామివారి రథసప్తమి వేడుక ఈ నెల 16వ తేదీన జరగన్నున్న నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్, ఎస్పి.జి ఆర్ రాధిక రథసప్తమి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ క్రమంలో ముందుగా ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ గారికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులతో స్వామీ వారి ఆలయ ప్రాంగణం తోపాటు ఇంద్ర పుష్కరని, ఉచిత దర్శనంతో పాటు, విఐపి, వివిఐపి దర్శనం మార్గాల ఏర్పాట్లుపై అరా తీశారు. దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు జరగాలని అధికారులు ఆదేశించారు. అదేవిధంగా రథసప్తమి రోజున ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులు సూచించారుట్రాఫిక్ అంతరాయం కలగకుండా భక్తుల యొక్క ద్విచక్ర వాహనాలు, కార్లు 80 అడుగుల రహదారి మార్గంలో వాహనాల పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. దర్శన మార్గాలలో నాణ్యమైన భారికెడులను ఏర్పాటు చేయాలన్నారు. దర్శనం పూర్తి చేసుకొన్న తర్వాత భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా మిగతా 2లో

పేటలో సినీమా రాజకీయం

- అధికార విపక్షాల పోటాపోటీగా ఉచిత సినిమా ప్రదర్శన.
- నిశితంగా గమనిస్తున్న ఓటర్ మహాసయుడు

నరసన్నపేట ఫిబ్రవరి 14 మేజర్న్యూస్ : నరసన్నపేట పట్టణంలో తెలుగుదేశం, వైసీపీ పార్టీల మధ్య సినీ రాజకీయాల మొదలయ్యాయి. నిన్నటి వరకు యాత్ర 2 సినమా స్థానిక లక్ష్మీ థియేటర్లో వైసీపీ నాయకులతో కార్యకర్తలతో కళకళలాడింది. నేడు రాజధాని ఫైల్స్(ఒక్కడి అహం) అనే సినిమాతో తెలుగుదేశం శ్రేణులు స్థానిక రాజేశ్వరి థియేటర్లో వీక్షించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. నరసన్నపేట రాజకీయ ముఖ చిత్రంలో కార్యకర్తలకు సినిమాలు చూపించే కార్యక్రమాలతో ఎన్నికల వార్ మొదలయ్యిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గెలుపు కోసం ఇరుపక్షాల నేతలు ఓటర్లను ప్రభావితం చేసేందుకు కార్యకర్తలకు దిగువ శ్రేణి నాయకులకు తాయిలాల ముట్టజెప్పుతో ప్రజల ముందుకు తోస్తున్నారు. సంక్షేమ నినాదంతో అధికారపక్షం , అభివృద్ధి లేని సంక్షేమం ఎందుకని విపక్షం, మేము చేసిన అభివృద్ధి చూపిస్తామని అధికారపక్షం, గతంలో చేసిన అభివృద్ధి పనులను నిలిపివేశారని విపక్షం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఓటర్లను గందరగోళంలోకి నేడుతున్నారు . నరసన్నపేట రాజకీయం ముదిరి పాకాన పడింది. మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. పలు అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవాలు కూడా మొదలుపెట్టేశారు. ఎన్నికల నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తూ ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీ దే విజయం అన్నట్లు విజయ బావుటా ఎగరవేయుటకు తమ వంతు ప్రయత్నాలు మొదలుపెట్టేసారు. తండ్రికి తగ్గ తనయుడిగా డాక్టర్ కృష్ణ చైతన్య నియోజకవర్గంలో నిరంతరము తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. తెలుగుదేశం పార్టీ పరిస్థితి టిక్కెట్ తేల్చుకోలేని స్థితిలోఉంది. అయోమయంగా కేడర్ పరిస్థితి, పార్టీ ఇచ్చిన అన్ని కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ముందుకు సాగుతున్న నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నిటా తానై నడిపిస్తున్నారు. టిక్కెట్టు తమకే అని ప్రచారం నిర్వహిస్తున్నారు. యువ వైద్యుడు మాజీ ఎమ్మెల్యే బగ్గు లక్ష్మణరావు కుమారుడు శ్రీనివాస్ కు టిక్కెట్టు కేటాయిస్తారని నియోజకవర్గంలో ఒక ప్రచారం జరుగుతుంది. ఈ మధ్యకాలంలో పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం అయోమయంలో పడింది. శ్రీనివాస్ కే టికెట్ ఇస్తే మా పరిస్థితి ఏంటి? అని బాహాటంగాఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లోకేష్ పర్యటనతో ఒక మిగతా 2లో

ఏయూలో రూ.5 కోట్లతో ఆహార పరీక్ష,
ప్రమాణీకరణ ప్రయోగశాల ఏర్పాటు

నగర మేయర్ జి. హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున చేతుల మీదుగా ప్రారంభం

విశాఖపట్నం,ఫిబ్రవరి 14, మేజర్న్యూస్: ఆంధ్రా యూనివర్సిటీ కెమెస్ట్రీ విభాగంలో రూ.5 కోట్లతో ఏర్పాటు చేసిన ఆహార పరీక్ష, ప్రమాణీకరణ ప్రయోగశాలను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున బుధవారం ప్రారంభించారు.విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సులో జరిగిన ఒప్పందాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెండు మిగతా 2లో

శారదా కాలనీ రెసిడెన్షియలా? కమర్షియలా?

రెసిడెన్షియల్ పేరుతో కమర్షియల్ వ్యాపారాలకు నెలవు ఈ శారదా కాలనీ.-ఒక వర్గానికి చెందిన వారివే ఇక్కడ ఎక్కువ గోడౌన్లు.-రెసిడెన్షియలే అంటూ జీవీఎంసీ ఖజానాకు భారీగా గండి

అనకాపల్లి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణంలోని నెహ్రూచౌక్ కు కూతవేటు దూరంలో ఉంది ఈ శారదా కాలనీ. గ్రేటర్ విశాఖపట్టణం నగర ప్రాంతపరిధిలో అనకాపల్లి పట్టణ ప్రాంతం ఇప్పటివరకు కొనసాగటం వలన ఈ ప్రాంతంలో అన్ని గృహ సముదాయాలే ఉండేవి. కానీ మిగతా 2లో

మా మంచి నేత గడసాల!

షిప్‌యార్డు అభివృద్ధికి ఎంతో కృషి
జనసేన రాష్ట్ర కార్యదర్శి పదవి వరకు విజయ యాత్ర

విశాఖపట్నం,ఫిబ్రవరి 14, మేజర్న్యూస్: గడసాల అప్పారావు..ఈ పేరంటే విశాఖలో తెలియని వ్యక్తులుండరు. ముఖ్యంగా గాజువాక ప్రాంతంలో ఈయన జగమెరిగిన బ్రాహ్మడు. సమాజ సేవ చేయాలనే తపన పడే వ్యక్తి. షిప్ యార్డ్ సహా పలు పరిశ్రమల పరిధిలో 30ఏళ్లగా లీడర్ అయ్యి జనం మదిలో ఉన్నారు. ఉద్యోగులు, కాంట్రాక్టర్ల మధ్య యూనియన్ నేతగా సత్సంబంధాలు నెరపడంలో ఆయనకు ఆయనే సాటి. ముఖ్యంగా యాజమాన్యంతో సఖ్యతగా ఉంటూనే కార్మికుల పక్షాన పోరాడే నేత ఈయన. అంతెందుకు షిప్‌యార్డులో వేజ్ రివిజన్ కోసం పోరాడిన వ్యక్తీ గడసాలే. అన్నివర్గాలతోనూ కలుపుగోలుగా ఉండే వ్యక్తి గడసాల అప్పారావు. ఇప్పుడిదంతా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే..అప్పారావు ఇప్పుడు రాజకీయ అరంగేంట్రం చేసి జనసేన పార్టీలో రాష్ట్ర కార్యదర్శి స్థాయికి ఎదిగిపోయారు. ప్రభుత్వ అధీనంలోనే పీఎస్‌యూలు కొనసాగాలని, ట్రేడ్ యూనియన్లు ఆ దిశగా పని చేయాలని, ప్రైవేట్కైజేషన్‌కు వ్యతిరేంగా అంతా ఒక్కతాటిపై నిలబడాలని బలంగా కోరుకునే వ్యక్తి అప్పారావు.

2018నుంచి సేనలోనే

జనసేనాని పవన్ కల్యాణ్ ఆదర్శాలు నచ్చి 2018లో గడసాల అప్పారావు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఐఎన్‌టీయూసీలో చక్రం తిప్పుతూనే జనసేన పార్టీలోనూ ఆయన కీలకమయ్యారు. పార్టీని లక్ష్యాన్ని ఛేదించడంతో పాటు పార్టీని బలోపేతం చేసేందుకు ఆయన నిర్విరామ కృషి చేస్తున్నారు. పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశాల్లో బయటి పరిస్థితుల్ని కుండ బద్దలు కొట్టేలా చెప్పడం ఆయనకు పరిపాటి. పార్టీ ఏ పని అప్పగించినా అలసట లేకుండా చొచ్చుకుపోయి లక్ష్యాల్ని చేధించగల వ్యక్తి ఆయన. పవన్ ఐడియాలజీని నేను నచ్చుతాను. అందుకే నేను జనసేనాని పవన్ కల్యాణ్ వెంటే నడుస్తానంటారు అప్పారావు. 2019 ఎన్నికల్లో గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థిగా సాక్ష్యాత్తూ పవన్ కల్యాణే రంగంలోకి దిగడంతో ఓ కార్యకర్తగా గడసాల మిగతా 2లో

శంఖారావం సభ..అదిరిందయ్యా చంద్ర!

(మొదటి పేజీ తరువాయి)

చేసి హౌరా అనిపించారని అన్ని రంగాలలో ఉత్తరాంధ్రను వెనక్కి నెట్టారని కాపాడుకోవాల్సిన ఆస్తులను దిగమింగారని ఆరోపించారు. జగన్కు సినిమా పిచ్చి ఎక్కువ అయిందని ఓ పక్క వ్యూహం మరోపక్క యాత్ర అంటున్నాడని రాష్ట్ర అభివృద్ధిని పక్కన పెట్టి సినీ పబ్లిసిటీకి తన పార్టీ నాయకులను కార్యకర్తలను ఎద్దేవా చేశారు. 25 మంది ఎంపీలను ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా పోలవరం ప్రాజెక్టు తదితర ఎన్నో ప్రయోజత కార్యక్రమాలను సాధిస్తామని గత ఎన్నికల్లో ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత తనపై ఉన్న కేసులను తన కుటుంబ సభ్యులపై ఉన్న తప్పించడానికి ప్రేయసి పడ్డారు తప్ప రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం చర్యలు చేపట్టలేదని ఫలితంగా ప్రత్యేక హోదా లేదు రాజధాని మాటే లేదు పోలవరం అటకెక్కిందని గేలి చేశారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇంతవరకు ఉన్న విశాఖ రాజధాని పోయి హైదరాబాదు రాజధాని అంటూ సన్నాయి నొక్కులు నాయకులు నొక్కుతున్నారని ఇదంతా రాష్ట్ర ప్రజలను మరో మారు మోసగించడానికి జర జాగ్రత్తగా ప్రధానికం ఎన్నికల ఉండాలని అప్రమత్తం చేశారు. సామాజిక న్యాయం అంటూ స్వరం పలుకుతున్న వైకాపా ప్రభుత్వం ఆ పార్టీ ఎమ్మెల్యేలను నియోజకవర్గ బదిలీలు సీట్లు మార్పులు పెట్టడంతో ఎస్సీ, ఎస్టీ బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని దీనికి ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. బీసీలు అంటే బ్యాక్ వర్డ్ కాదు బ్యాక్ బోన్ అంటూ నినదించిన జగన్ రెడ్డి నేడు ఆయా వర్గాల వెన్నుముకను విరుస్తున్నారని రానున్న రోజుల్లో దగాపడ్డ బీసీలే జగన్ రెడ్డి వెన్నుముకను విరిచే పరిస్థితి ఎంతో దూరంలో లేదని జోష్యం చెప్పారు. ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలు బీసీలు ఓటు హక్కుతో వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత తెలుగుదేశం పాలనలో ఉమ్మడి విజయనగరం జిల్లా అభివృద్ధికి ప్రజల ఆకాంక్ష మేరకు సాగునీరు తాగునీరు మరింత అందుబాటులో తెచ్చేందుకు అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రాధాన్యత కార్యక్రమాలను అమల్లోకి తెచ్చారని తన హయాంలో దాదాపు 70 80 శాతం పనులు పూర్తికాగా మిగిలిన 20 శాతం పనులు అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి కేవలం పార్టీ విభేదాలు నేపథ్యంలో కొనసాగించగా మూలకు చేరాయని అందులో భాగంగానే నాగావళి వంశధార నదుల అనుసంధానం, పార్వతిపురం కేంద్రంలో హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం, పట్టణంలో లబ్ధిదారులకు అందజేత కార్యక్రమం ఆగిపోయాయని రానున్న రోజుల్లో అధికారంలోకి రావడంతోనే నదులు కావించి ఉమ్మడి విజయనగరం శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ప్రాంతాలకు సాగునీరు తాగునీరు మరింత ఎక్కువగా అందించేందుకు చర్యలు చేపడతామని తోటపల్లి ఎడమ కాలువ పనులు పూర్తిచేసి బలిజిపేట సీతానగరం బొబ్బిలి నియోజకవర్గంలోని మండలాలకు సాగునీరు మరిన్ని ఎకరాలకు అందేలా చర్యలు తీసుకుంటామని జంజావతి రబ్బర్ డాం ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించి పార్వతిపురం మండల వ్యవసాయ భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు చర్యలు చేపడతామని కుడి ఎడమ కాలువలను కూడికలు తీసి అభివృద్ధికి చేయూత అందిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో జగన్ రెడ్డి ఇచ్చిన హామీలలో ఒకటైన పూర్తిస్థాయిలో నెరవేర్చారాన్ని ప్రశ్నించారు. ఆయన ఆయన అనుచరుగణం ఇసుక, అక్రమ మద్యం, ల్యాండ్లు మైండ్లు స్కాములు తప్ప జిల్లా ప్రజల ఆకాంక్షలను మౌలిక అవసరాలను నెరవేర్చలేదని కనీసం రోడ్లు కూడా వేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆక్షేపించారు. పరిశ్రమల స్థాపన పక్కన పెడితే ప్రకటించిన ఆసుపత్రులు ఇంజనీరింగ్ కాలేజీ ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణంపై కూడా దృష్టి సారించి లేకపోయారని ఆరోపించారు.

ఎమ్మెల్యే జోగారావు మరో చిన్న సైకో...

సీఎం జగన్ రెడ్డి రాష్ట్రానికి సైకో అయితే పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే జోగారావు చిన్న సైకో అని అధికార దర్పంతో అహంకారంతో ప్రతిపక్ష నాయకులపై దాడులు అక్రమ కేసులు బెదిరింపులు పూనుకున్నారని ఈ అరాచకాలు మరి ఎన్నో రోజులు కొనసాగమని జగన్ రెడ్డికి పట్టనున్న అదోగతి ఈ అబద్ధాల జోగారావు కి కూడా పడుతుందని అందులో సందేహం వద్దని తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా కార్యకర్తలను అంటిపెట్టుకొని ఉంటుందని వారికి అన్యాయంగా ఏమాత్రం నష్టం జరిగినా వెనువెంటనే అండగా ఉంటుందని ఈ క్రమంలో పార్వతిపురం మున్సిపల్ కౌన్సిలర్ కోరాడ నారాయణరావు పై ఇటీవల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన భౌతిక దాడికి అధికారంలోకి రావడంతోనే బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుంటామని కార్యకర్తలు ఎవరు బి తెల్ల వద్దని భరోసా పలికారు. సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు అధికారాన్ని అంటపెట్టుకొని అధికారులను మభ్యపెడుతూ ప్రలోభాలకు లోని చేస్తూ చేపడుతున్న చర్యలపై జ్యుడీషియల్ విచారణ జరిపించి అవసరమైతే తగు చర్యలకు తెలుగుదేశం జనసేన పార్టీలు ముందుకు వెళ్తాయని అందులో సందేహం లేదని హెచ్చరించారు.

నియోజకవర్గానికి హామీల వరాలజల్లు...

తెలుగుదేశం జనసేన పార్టీలు మరో రెండు నెలల్లో అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన వెంటనే పార్వతీపురం నియోజకవర్గ అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని అందులో భాగంగా అదారుగడ్డ మినీ రిజర్వాయర్ పూర్తి, వెనుకబడ్డ మన్యం జిల్లాలో అవసరమైన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతను ఆదుకుంటామని, పార్వతీపురం పట్టణ సుంద్రీకరణకు చిత్తశుద్ధితో ముందుకు పోతామని, ఇంటింటికి త్రాగునీటి అవకాశాలను మెరుగుపరుస్తామని, గిరిజన అభివృద్ధికి జీవో నెంబర్ మూడును పక్కాగా అమలు చేస్తామని వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు.

సూపర్ సిక్స్ ప్రచారాన్ని బాధ్యతగా తీసుకోండి..

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే సూపర్ సెక్స్ హామీలను పక్కా అమలు కోసం త్రికరణ శుద్ధితో ఉందని ఎన్నికల్లో నాట ఇంటింటికి పార్టీ ఆలోచనలను సిద్ధాంతాలను తీసుకోని వెళ్లేందుకు క్లస్టర్ కోఆర్డినేటర్లు బూత్ కన్వీనర్లు, పార్టీ నేతలు విస్తృత ప్రచారం చేపట్టి కుటుంబాలకు తెలుగుదేశం జనసేన పార్టీలో తరఫున రాబోయే రోజుల్లో వణుగోరే ప్రయోజనాలను వివులీకరించాలని తద్వారా ఎన్నికల్లో వేల ప్రజల మద్దతు పొందాలని సూచించారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితాన్ని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని విద్యా దీవెన ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీ వారి తల్లుల ఖాతాలో 15000 రూపాయలు జమ చేయనున్నట్లు 18 నుండి 59 ఏళ్లలోపు మహిళలకు ఏడాదికి 18,000 ఆర్థిక సహాయం అందించినట్లు రైతుల పెట్టుబడి ప్రోత్సాహం కింద ఏడాదికి 20 వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేసేందుకు నిరుద్యోగ యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు పక్కాగా కల్పిస్తామని హామీ ఇవ్వాలని అనివార్య కారణాలవల్ల కల్పించ లేకపోతే నిరుద్యోగ భృతి కింద నెలకు 3000 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తామని భరోసా పలకాలని జాబ్ క్యాలెండర్ నిర్నేత తేదీల్లో ప్రకటిస్తామని ఖాళీలు ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని హామీలతో కూడిన భరోసా ప్రతి కుటుంబానికి తెలుగుదేశం జనసేన కార్యకర్తలు కల్పించాలని స్పష్టం చేశారు.

ప్రసంగం జరుగుతున్నంత సేపు హాజరైన ప్రధానికం చప్పట్లు ఎల్లలతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీ మద్దతును పలకడంతో నిర్వాహకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. పార్వతిపురం సభలో జనరేటర్ ఇబ్బంది పెట్టడంతో రెండు మూడుసార్లు మైకులు మొరాయించడం లోకేష్ కల్పించుకొని వైకాపా దిష్టి ఈ మరాయింపుతో పోయిందని చలోక్తులు విసరడం కనిపించింది. పార్వతిపురం సభలో ఇంచార్జ్ బోనాల విజయ్ చంద్ర అన్ని తానై కార్యక్రమాన్ని ముందుండి విజయవంతం చేయడంతో అదిరిందయ్యా చంద్రం అంటూ లోకేష్ కోసమేరుపుగా కితాబ్ అవ్వడంతో ఆయన మార్గంలో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పార్వతిపురం సభలో మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అరకు పార్లమెంట్ పార్టీ బాధ్యులు ఎడారి శ్రావణ్ కుమార్ జనసేన ఇన్చార్జ్ ఆదాడ మోహన్ రావు లు వేదికపై ఆసీనులు కాగా సాలూరు సభలో నియోజకవర్గ ఇన్చార్జ్ గుమ్మడి సంధ్యారాణి మాజీ ఎమ్మెల్యే బంద్దేవ్ మరో ఆశావాహురాలు మోజూరు తేజవతి తదితరులు పాల్గొన్నారు. బుధవారం నాటి సభలతో పార్వతిపురం మన్యం జిల్లా శంఖారావం కార్యక్రమం ముగిసినట్లు అయ్యింది తర్వాత విజయనగరం జిల్లాలో కార్యక్రమం కొనసాగింది. ఆయా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్లాస్టర్ ఇన్చార్జీలు బూత్ కన్వీనర్లు తోపాటు వేల సంఖ్యలో అభిమానులు ప్రజలు పాల్గొని సభలను విజయవంతం చేయడంతో నారా లోకేష్ బృందం సంతృప్తి వ్యక్తం చేసింది

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ బ్యాంక్స్, క్రెడిట్ సొసైటీస్ జాతీయ సమాఖ్య డైరెక్టర్‌గా చలసాని రాఘవేంద్రరావు ఎన్నిక

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: ప్రగతి బాటలో ముందుకు సాగుతూ సభ్యుకందరికీ క్రమం తప్పకుండా డివిడెండ్లు అందజేస్తున్న విశాఖ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కు జాతీయస్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. బ్యాంకు చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు నాఫ్ కాబ్ డైరెక్టర్ గా ఎన్నిక కావడం విశాఖకోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు పనితీరుకు నిదర్శనం గా చెప్పుకోవచ్చు. న్యూ ఢిల్లీ లోని జాతీయ కోఆపరేటివ్ యూనియన్ ఆడిటోరియం లో జరిగిన ఎన్నికల్లో 222 ఓట్లకు గాను 211 ఓట్ల తో చలసాని గెలుపొందారు. ఈ సందర్భం గా జరిగిన అభినందన వేడుకల్లో బ్యాంకు సి ఇ ఒ పి.వి. నరసింహమూర్తి, అన్ని బ్రాంచీల సిఇఒలు సిబ్బంది పాల్గుని చలసానిని సత్కరిస్తూ.. అభినందించారు.

మా మంచి నేత..గడసాల!

(మొదటి పేజీ తరువాయి)ల

అప్పారావు తన శక్తికి మించే పని చేశారు. వివిధ ప్రాంతాల వారిని కలగలిపి, సమావేశాలేర్పాటు చేయడం, నిత్య వారీ కార్యకలాపాల్లో చురుకుగా పని చేసి ఆ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారు. గాజువాక ఎన్నికల మేనిఫెస్టో తయారు చేయడంలోనూ కీలక పాత్ర పోషించారు. విశాఖ%--%విజయనగరం మధ్య రెండున్నరేళ్లగా తిరుగుతూ 9నియోజక వర్గాల పరిధిలో ఆయన తిరగని ఊరంటూ లేదు. ఆయన కృషి ఫలితంగా వందలాది మంది జనసేనలో చేరారు. ఆ జిల్లాలోని స్థానిక ఎన్నికల్లో బీఫారాలు అందజేయడంలోనూ అప్పారావు విశేష కృషి జరిపారు.

వారాహి యాత్రలోనూ ఆయనే కీలకం

జనసేనాని పవన్ కల్యాణ్ చేపట్టిన వారాహి యాత్రలోనూ గడసాల అప్పారావు కీలక పాత్ర పోషించారనడంలో అతిశయోక్తి లేదు. పాయకరావు పేట నుంచి పి.గన్నవరం వరకూ ఆయదనే ప్లానంతా. కో%--%ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తూ పనంతా తన భుజాలపైకెత్తుకున్నారు. అదే విధంగా బీజేపీతో జనసేన కలిసి నడిచేలా ఎన్నో వ్యూహాలు రచించారాయన. ముప్పయేళ్ల పాటు ఆయన ఐఎన్‌టీయూసీ ద్వారా షిప్‌యార్డు యూనియన్ లీడర్‌గా విశేష కృషి జరిపారు. యూనియన్‌లో ప్రధాన కార్యదర్శితో పాటు అధ్యక్ష స్థాయికి ఎదిగారు. విశాఖ సంఘం జిల్లా అధ్యక్షుడిగా, సంఘం రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులుగా కూడా పని చేశారు. ఆలిండియా వర్కింగ్ కమిటీ సభ్యులుగా, ఆలిండియా ఇంజనీరింగ్ వర్కర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా, మెటల్ వర్కర్స్ ఫెడరేషన్ డిఫెన్స్ షిప్‌యార్డ్స్ ఫెడరేషన్ నేతగా కూడా పని చేశారు. ఇలా చాలా పదవుల్ని అధిష్టించి న్యాయం చేసిన వ్యక్తి ఆయన.

పదవులే కాదు..విభాగాలకూ నేతృత్వం

పదవుల్ని అధిరోహించడమే కాదు గడసాల అప్పారావు ఎన్నో విభాగాలకు నేతృత్వం వహించారు. డాక్టర్ గడసాల సోమ శేఖర్ మెమోరియల్ ట్రస్టు, విజయ వాహిని ఎడ్యుకేషనల్ అకాడమీ, పౌర సంక్షేమ సంఘం, చ్మెతన్య నగర్ డెవలెప్‌మెంట్ అసోసియేషన్ (చినగంట్యాడ)కు కూడా ఆయన పని చేశారు.

ఎక్కడ్కెనా పని చేస్తా

జనసేన తరఫునా తాను ఎక్కడ్కెనా పని చేస్తానని గడసాల చెబుతున్నారు. గాజువాకతో పాటు విశాఖ పశ్చిమ, పెందుర్తి, అనకాపల్లి, చోడవరం ప్రాంతాల్లో తనకు సత్తా ఉందని, ఆర్థికంగా, సామాజికంగా, సేవాతత్పరుడిగా, అనుభవశాలిగా, వ్యూహకర్తగా పనిచేయగలనంటూ భరోసా ఇస్తున్నారు. ప్రజా సేవ కోసం నిత్యం పరితపించే గడసా ల అప్పారావు ఆయన తన భవిష్యత్తులో మరిన్ని పదవుల్ని అలంకరిస్తారని ఆశిద్దాం.

ఇదీ గాజువాకలో ఓటర్ల పరిస్థితి

..కాపు యాదవులు అధికంగా ఉండే గాజువాకలో వారిదే 22శాతం మేర చక్రం తిప్పే అవకాశం ఉందంటున్నారు. ఆ తర్వాతి స్థానంలో కొంపర/రెడ్డిక, కొప్పుల వెలమ, యాత, ముస్లిం, బెస్త, గవర, మాల, ఇతర సామాజిక వర్గాలున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. మాదిగ, పద్మశాలి, కమ్మ, బ్రాహ్మణ, రజక, క్రైస్తవ, ఉప్పర, రెల్లి, కాళింగ, వైశ్య, కంసాలి, పట్నాయిక్, దేవాంగ, తెలికుల, జంగం, పేరిక కులస్తున్న గాజుకవాలో తనకు అవకాశం కల్పిస్తే జనసేన అభ్యర్థిగా బరిలోకి విజయం సాధిస్తానని గడసాల అప్పారావు భరోసా ఇస్తున్నారు. ఆల్ ది బెస్ట్ చెప్పేద్దామా మరి.

రథసప్తమి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

ఆలయం నుంచి బయటకు వెళ్లేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీసు కంట్రోల్ రూం ఏర్పాటు చేసి భక్తులుకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. సీసీ కెమెరాలు ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని అదేశించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ, సి.హెచ్ రంగయ్య, ఎండోమెంట్ ఆర్జెసి విజయకుమార్, సహాయ కమిషనర్ డి.వి.వి.ప్రసాద్ పట్నాయక్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో 'రాజధాని'పై దిద్దుబాటు!

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్లన్నారని, ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయి రాత్రికి రాత్రే చంద్రబాబు అమరావతి అంటూ తాత్కలిక భవనాలు నిర్మించి వచ్చారన్నారు. విభజన చట్టంలో అప్రస్తుతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని మాత్రమే సుబ్బారెడ్డి చెప్పారంటూ మంత్రి బొత్స వివరణ ఇచ్చారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల్ని తీరుస్తామని, ఉద్యోగ సంఘాలు చెబుతున్నది వాస్తవం కాదన్నారు. సమ్మెకు వెళ్లకూడదనేదే తమ ధ్యేయమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీది ఒంటరి పోరాటమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విద్య, వైద్యం, సంక్షేమం, వ్యవసాయమే కాకుండా అనేక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. తాము చెబుతున్నవాటిని ప్రతిపక్షాలు వక్రీకరిస్తున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వ తీరు, జగన్ ఢిల్లీ వెళ్తున్న కారణాలు, రాష్ట్రాభివృద్ధి, నిరుద్యోగుల సమస్యలు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం తదితర అంశాలపైనా మంత్రి బొత్స మాట్లాడారు

పేటలో సినీమా రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

క్లారిటీ వస్తుందని ఆశపడ్డ కార్యకర్తలకు నిరాశే మిగిలింది. ఏమి చేయాలో పాలుపోని స్థితిలో ఎలా ముందుకెళ్లాలో అనే ఆలోచనతో క్యాడర్ నిస్తేజం లో ఉంటే రమణమూర్తి పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్తేజ నింపేందుకు తనదైన శైలి లో ముందుకు తోసుకు పోతున్నారు. అధికారపక్షంపై ప్రజా వ్యతిరేకతను మూటగట్టేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇవన్నీ గమనిస్తున్న ఓటర్ అన్న ఎలా స్పందిస్తాడో వేచి చూడాలి.

ఏయూలో రూ.5 కోట్లతో ఆహార పరీక్ష, ప్రమాణీకరణ ప్రయోగశాల ఏర్పాటు

వ్యవసాయ ఉత్పత్తి కేంద్రాల ప్రారంభోత్సవంతో పాటు వివిధ పరిశ్రమలకు శంకుస్థాపన కార్యక్రమం బుధవారం ఉదయం జరిగింది.ఈ కార్యక్రమానికి తాడేపల్లి నుంచి రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, నెల్లూరు నుంచి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రోసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వర్చువల్ గా హాజరై ప్రారంభించారు.జిల్లాలో ఎ.పి.ఎఫ్.పి.ఎస్. (ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ) నిధులు రూ.5 కోట్లతో ఆరు వేల అడుగుల విస్తీర్ణంలో ఏయూ కెమిస్ట్రీ విభాగంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ప్రోసెసింగ్ అండ్ స్టాండర్డైజేషన్ లేబోరేటరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ముఖ్య అతిథిగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రయోగశాలను శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జునతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఆహార నాణ్యత పరీక్ష సౌకర్యాన్ని అందించే అత్యాధునిక ప్రయోగశాల ఇదని ఏయూ వీసీ ప్రొ. పీవీజీడీ ప్రసాద్ రెడ్డి మంత్రులకు వివరించారు. విద్యా, వాణిజ్య ప్రయోజనాల కోసం ఈ ప్రయోగశాల ఉపయోగించబడుతుందని తెలిపారు. కల్తీ సరుకులతో ప్రజల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఈ ప్రయోగశాల ద్వారా సరుకుల నాణ్యత ప్రమాణాలను తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ ప్రోజెక్ట్ కు ఏ.పీ.ఎఫ్.పి.ఎస్ రూ.5 కోట్లు,జిల్లా కలెక్టర్ రూ.2 కోట్ల సిఎస్ఆర్ నిధులను మంజూరు చేస్తున్నట్లు మంత్రులకు వివరించారుఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ప్రొ. ఎం. జేమ్స్ స్టీఫెన్, సైన్స్, టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కె. శ్రీనివాసరావు, ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపాల్ వై. రాజేంద్రప్రసాద్, ఆర్ అండ్ డి డీన్ ప్రొ. కె. బసవయ్య, వివిధ విభాగాల ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా గదర్ 2

విశాఖపట్నం, 14 ఫిబ్రవరి 2024: వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఎమోషనల్ఎంటర్టైనర్ గదర్ 2, ఫిబ్రవరి 18 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు,జీ తెలుగులో ప్రసారం కానున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు. అనిల్ శర్మ దర్శకత్వంలో 2001లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'గదర్: ఏక్ ప్రేమ్ కథ'కు సీక్వెల్గా ఈ సినిమా తెరకెక్కిందని బాలీవుడ్ యాక్టర్స్ సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ నటించిన ఈ చిత్రం 1971 ఇండో-పాకిస్థాన్ యుద్ధంలో తారా సింగ్ (సన్నీ డియోల్)ప్రయాణమే ప్రధాన ఇతివృత్తంగా తెరకెక్కిందని . జైలులో ఉన్న తన కుమారుడు చరణ్జీత్సింగ్ (ఉత్కర్ష్ శర్మ) ను రక్షించడానికి పాకిస్థాన్ నుంచి తిరిగివచ్చిన తారా సింగ్ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడు అనేది ఈ సినిమా కథని .థియేట్రికల్ రిలీజ్సక్సెస్ తర్వాత ఫిబ్రవరి 18న సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్న 'గదర్ 2' ప్రేక్షకులకు అదిరిపోయే వినోదాన్ని పంచడానికి సిద్ధమైందన్నారు .

అభ్యర్థులను ఇంకా ప్రకటించని టీడీపీ

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థుల పేర్లను ప్రకటించాల్సి ఉంది. దీనివలన...ప్రజల్లో కూడా ఆ యా అభ్యర్థులపై ఒక అవగాహన రావడమే కాదు....నేతలు కూడా ప్రజలకు దగ్గరయ్యేందుకు అవకాశం ఉంటుంది. కానీ. టీడీపీ మాత్రం ఇప్పటికి కూడా అభ్యర్థులను ప్రకటించకుండా నాన్చుడు ధోరణి ప్రదర్శిస్తోంది. దీంతో ఆ యా నియోజకవర్గాల్లో ఉన్న ఆశావహులు తీవ్ర అసంత్రుప్తి చెందుతున్నారు. గత ఎన్నికల్లో కూడా టీడీపీ ఆలస్యంగా అభ్యర్థులను ప్రకటించింది. అప్పటికప్పుడు ఎన్నికల సమయంలో అభ్యర్థులను ప్రకటిస్తే తీవ్ర మైన నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అంటున్నారు .విజయనగరం నియోజకవర్గంలో సాక్షాత్తు ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులున్న నియోజకవర్గంలో అయితే మరి ఎక్కువగా ఉంది. అశోక్ గజపతిరాజు అడ్డాలో వర్గపోరు చూస్తే పరిస్థితి ఇట్టే అర్థమై పోతుందని కార్యకర్తలే చెప్పుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగాలని ఉవ్విళ్లూరుతున్న విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత తన ప్రయత్నాలను కొనసాగుతూ వస్తున్నారు. అయితే అశోక్ గజపతిరాజు చాణక్యత ముందు అవి నిలువలేకపోతున్నాయని వాదన వినిపిస్తోంది. విజయనగరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జిగా అదితిగజపతి పేరే మొన్నటి వరకు వినిపించినప్పటికీ ఆమె పాత్రను అశోక్ గజపతిరాజు పోషిస్తు వస్తున్నారు. ఇటీవలి ఆ పార్టీ కార్యక్రమాలలోనూ పాల్గొంటూ విజయనగరం అసెంబ్లీ బరిలో అశోక్ గజపతిరాజు మాత్రమే నిలుస్తారన్న సంకేతాలను ఇవ్వల్సి వస్తోందని.. తద్వారా మీసాల గీత ఆశలు వదులుకోవా ల్సిందేనని చెప్పగనే చెబుతున్నారని అశోక్ వర్గం చెప్పుకుంటున్నారు. దీనిని కౌంటర్ చేయడానికి గీత తన క్యాస్ట్ కార్డు ను మరోవైపు అకస్మాత్తుగా తెర మీదకు తెచ్చి బీసీ నినాదాన్ని లేవనెత్తుతున్నారని ప్రచారం సాగుతోంది. ఇలా విజయనగరంలో వర్గపోరు నడుస్తోంది. నియోజకవర్గ ఇంచార్జి గా ఉన్న పూసపాటి అదితి గజపతి రాజు గత కొంత కాలంగా పార్టీ కార్యక్తమాలకు దూరంగా ఉంటున్నారు. అయితే ఇటీవల కాలంలో విజయనగరం నియోజకవర్గ ఇంచార్జి గా పూసపాటి అదితి గజపతి రాజు నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.బాబు షూరిటి భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమంలో పట్టణంలో పాటు, మండలంలో పర్యటన లు చేస్తున్నారు.టిక్కెట్ అదితి గజపతి రాజు కేటాయిస్తారా లేక పూసపాటి అశోక్ గజపతి రాజు కు ఇస్తారా అన్నది తెలియాల్సి ఉంది.నెల్లిమర్ల నియోజకవర్గం విషయానికి వస్తే టీడీపీ అధిష్టానం అక్కడ కొద్దీ నెలల క్రితం భోగాపురం మాజీ ఎం.పి.పి.కర్రోతు బంగార్రాజు ను నియోజక వర్గ ఇంచార్జి గా నియమించింది. అంతకు ముందు ఇక్కడ నలుగురు నాయకులు తానంటే తానేనని చెప్పుకునేవారు.. ఎవరి వెంట నడవాలో తెలియక వేచి చూసే ధోరణి అవలంబినుంచేది క్యాడర్. కర్రోతు బంగార్రాజు, కంది చంద్రశేఖర్ లు, పతివాడ తమ్మునాయుడు , కడగల ఆనంద్ వర్గాలుగా నడిచేవి. నియోజక వర్గ ఇంచార్జి గా కర్రోతు బంగార్రాజు ను నియోజక వర్గ ఇంచార్జి గా నియమించి న మిగతా వారు ఏ మేరకు సహకరిస్తారో వేచి చూడాలి.తెలుగుదేశం పార్టీ జనసేన పొత్తులో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గం ను జనసేన కు కేటాయిస్తారనే టాక్ వినిపిస్తోంది.అయితే నెల్లిమర్ల నియోజకవర్గంలో కాపులు అధికంగా ఉన్నారు.లోకం మాధవి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన కావడం పూర్తిగా మైనస్ లో ఉన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం లో గ్రూపు రాజకీయాలు అంతగా లేవు.నియోజకవర్గ ఇంచార్జి గా కిమిడి నాగార్జున ఉన్నారు.గతం లో కంటే నియోజకవర్గంలో పని చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది.నాగార్జున కు పోటీగా విజయనగరం జిల్లా కేంద్రంలో జిల్లా అధికారిగా పని చేసి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన కోట్ల సుగుణాకర్ రావు తెలుగుదేశం పార్టీలో చేరారు.సుగుణాకర్ రావు స్వంత గ్రామం చీపురు పల్లి నియోజకవర్గంలోని మెరక ముడిదాం మండలంలోని చిన బంటుపల్లి గ్రామం.దింతో సుగుణాకర్ రావు చీపురు పల్లిలో ఎమ్మెల్యే టిక్కెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కిమిడి నాగార్జున మొదటి నుంచి నియోజకవర్గ ఇంచార్జి గా ఉన్నారు.నాగార్జున నియోజకవర్గంలో మరికొంత మంది నాయకులను కలుపుకుని వెళ్తే మంచిదన్న అభిప్రాయం ను వ్యక్తం చేస్తున్నారు. ఇక గజపతినగరం నియోజకవర్గంలో ఇన్చార్జిగా వున్న డాక్టర్ కేవీ నాయుడు, పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా వున్న కరణం శివరామకృష్ణవేర్వేరు గ్రూపులుగా ముందుకేగుతోన్న పరిస్థితి. టిక్కెట్ తనదంటే తనదని ఇరువురూ నియోజవర్గంలో చెప్పుకుంటున్నారు. ఇప్పుడు కొత్తగా కొండపల్లి శ్రీనివాస్ పార్టీ

మేము మేము మాట్లాడుకున్నాం.. మీకు ఎందుకు?

మీడియాతో నారాయణ విద్యా సంస్థ ఏజీఎమ్ నాగేశ్వరరావు. తోటి విద్యార్థుల ఎదుటే కొట్టడంతో విద్యార్థి వంశీ మనస్తాపంతో ఆత్మహత్య. విద్యార్థి ఆత్మహత్య నారాయణ పాపమే.. ఉన్నతమైన వ్యక్తి అవుతాడు అనుకున్నాం.. అనంత లోకాలకు పంపించేసారు...

అనకాపల్లి, ఫిబ్రవరి 14, మేజర్న్యూస్: మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి అని, మరో విద్యార్థికి ఇలా జరగకుండా నారాయణ విద్యాసంస్థలకు మూసివేయాలని మృతుని కుటుంబ సభ్యులతో పలు విద్యార్థి సంఘాలు బుధవారం స్థానిక నారాయణ కళాశాల వద్ద ఆందోళన నిర్వహించారు.ఈ విషయంపై మృతుని కుటుంబీకులు, విద్యార్థి సంఘాల నాయకులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని నరసింగరావుపేటలో గల నారాయణ విద్యా సంస్థల్లో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిగా ముచ్చకర్ల వంశీ చదువుతున్నాడు. ఈ నెల 12 వ తేదీన కళాశాల నూతన ప్రాంగణంలో నిర్వహిస్తున్న పరీక్షల్లో కాపీ కొడుతున్నాడు అనే నెపంతో సాటి విద్యార్థుల ఎదుటనే కొట్టడంతో తీవ్ర మనస్తాపం చెందిన విద్యార్థి వంశీ బుచ్చయ్యపేట మండల చిట్టియ్యపాలెం గ్రామంలోని తన నివాసంలోని మొదటి అంతస్తులో గల ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయమై విద్యార్థి సంఘాలు బుధవారం కళాశాల యాజమాన్యాన్ని ప్రశ్నించగా పోలీసుల సహాయంతో విద్యార్థి కుటుంబీకులు యాజమాన్యంతో చర్చించుకుని మూడు రోజుల తర్వాత కలవమని చెప్పారని విద్యార్థి సంఘం నాయకులు అన్నారు. మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఉన్నతమైన స్థానాలకు వెళ్లాలని తినడం మాని మా పిల్లాన్ని ఇక్కడ చేర్పించాము. అల్లారు ముద్దుగా పెంచుకున్న మా వారసుడని, చేతికి అంది వచ్చిన వాడిని పొట్టన పెట్టుకున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై యాజమాన్యాన్ని మీడియా మిత్రులు ప్రశ్నించగా మేము మేము మాట్లాడుకున్నాం.. మీకు ఎందుకు? మేము చెప్పేది రాసుకొని వెళ్ళిపొండి అని దురుసుగా విద్యార్థులతో ప్రవర్తించిన విధంగానే మీడియాతో కూడా అనకాపల్లి నారాయణ విద్యా సంస్థ ఏజీఎమ్ నాగేశ్వరరావు. వ్యవహరించారు. అంటే విద్యార్థి వంశీ మృతికి గల కారణం నారాయణ యాజమాన్యం తప్పిధమేనా? ఈ దురుసు ప్రవర్తనే విద్యార్థి మృతికి కారణం అయ్యిందా? చేతికి అందివచ్చిన కొడుకు ఒక్కసారిగా అందకుండాపోతే ఆ కుటుంబానికి కలిగిన నష్టాన్ని డబ్బుతో భర్తీ చేయడం న్యాయమేనా?. మా వైపు తప్పు లేదని గంభీరంగా ప్రగల్భాలు పలుకుతూనే సదరు యాజమాన్యం మరో వైపు పోలీసుల సమక్షంలో కుటుంబ సభ్యులతో మంతనాలు ఎందుకు చేస్తున్నట్లు? ముందు మందలించడంతో వలనే ఆత్మహత్య చేసుకున్నారని చెప్పిన ఏజీఎం నాగేశ్వరరావు మరుసటి మాకు ఏమి సంబంధం లేదు అనడంలో ఆంతర్యం ఎంటి? అసలు ఇంటర్మీడియట్ రీజినల్ కో – ఆర్డినేటర్ తన పరిధి లోని కళాశాలలపై నిఘా ఉంచుతున్నారా? ఇటువంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ జరుగుతుంటే ఎం చర్యలు తీసుకుంటున్నారు? విద్యా శాఖలో విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేదా? చూద్దాం సంభందిత అధికారులు ఏమి చర్యలు తీసుకుంటారో.

ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థుల మరణాలకు కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే!

ఈ మరణాలకు బాధ్యత వహిస్తూ రంపచోడవరం ఐ టిడిఏపిఓ సూరజ్ గనోరేనూ, పాడేరు పీఓ వీ.అభిషేక్ లను తక్షణమే సస్పెండ్ చేయాలి!! మావోయిస్టు నేత అరుణ డిమాండ్.

జి.మాడుగుల,ఫిబ్రవరి 14,మేజర్న్యూస్ : .గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల మరణాల పై విచారణ జరిపి బాధ్యులు పై కటిన చర్యలు తీసుకోవాలని మావోయిస్టు పార్టీ విశాఖ – అల్లూరి – అనకాపల్లి జిల్లాల డివిజన్ కమిటీ కార్యదర్శి అరుణ డిమాండ్ చేశారు.ఈ మేరకు స్తానిక విలేకరులకు బుధవారం ఇక పత్రిక ప్రకటన అందింది. వాటి సారాంశం ఇలా ఉంది.ఫిబ్రవరి 13వ తేదీ న విశాఖ జిల్లా మారికవలస గురుకుల పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న 12ఏళ్ళ జర్సింగి ప్రదీప్ అనే విద్యార్థి 3 రోజులుగా జ్వరంతో బాధపడుతూ వైద్యం అందక చనిపోయాడు. ఇదేమీ కొత్త విషయం కాదు. ఎందుకంటే ఈఒక్క నెలలోనే వివిధ ఆశ్రమ పాఠశాలలో పది, పన్నెండేళ్ళ చిన్నారులు వరుసగా నలుగురు మరణించారు. గత ఆరు నెలల్లో ఈమరణాలు పదుల సంఖ్యలోనే వున్నాయి. అయినా ప్రభుత్వం గానీ, అధికారులు గానీ ఏమాత్రం స్పందించడం లేదు. పైగా ఐ టి డిఏ ల పీఓలు సూరజ్ గనోరే, వి. అభిషేక్, గిరిజన విద్యాశాఖ డిడి కొండలరావు లు హాస్టల్ల నుండి పిల్లలు చెప్పకుండావెళ్ళిపోతున్నారనీ, తల్లితండ్రులు నిరక్షరాసులు కావడం వలన, నాటువైద్యం అందించడం వలనే పిల్లలు మరణిస్తున్నారనీతప్పంతా వాళ్ళదేనన్నట్టు అత్యంత నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు. విచారణ జరిపిస్తామని ఓ ప్రకటనపడేస్తున్నారు. చిన్నారులను కోల్పోయిన తల్లిదండ్రుల ఆవేదన, వివిధ ప్రజాసంగాలు చేస్తున్న ఆందోళనలు, రిలే నిరాహార దీక్షలుఇవేవీ వీరికి చీమ కుట్టినట్టుగా కూడా లేదంటే ఆదివాసీ పిల్లల ప్రాణాల పట్ల వీరికెంత నిర్లక్ష్యం వుందో అర్థం అవుతుంది.అంతేకాకుండా ఇలాంటి వ్యవహారాలు బయటకు రానీయకుండా వుండేందుకు %ఖణూ% పిఓలు ప్రభుత్వ స్కూళ్ళకు, హాస్టల్లకుఎటువంటి విద్యార్థి సంగాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు రావడానికి వీలులేదని నిబంధనలను పెట్టి అత్యంత నిరంకుశంగా వ్యవహరిస్తున్నాడు. అసలు వీరి మరణాలకు కారణాలు ఏమిటి? బాధ్యత ఎవరిది? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బేటీబచావో, బేటీ పడావో అంటూ విద్యార్థుల కోసం ఎన్నో పథకాలు, సంస్కరణలు ప్రవేశ పెడుతున్నామని ఊదరగొడుతున్నారు.కానీ హాస్టళ్ళలో పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించడం లేదు. ప్రభుత్వమే ప్రకటించిన మెనూను పాటించడం లేదు.పౌష్టికాహార లోపం వలనే పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఎక్కువగా రక్తహీనతతోచనిపోతున్నారు. అనారోగ్యాలకు గురైతే కనీసం వైద్యం కూడా అందించకుండా అత్యంత బాధ్యతారాహిత్యంగా ఆ పిల్లలను తమగ్రామాలకు పంపించివేసి చేతులు దులిపేసుకుంటున్నారు. వీరు ఆదివాసీ పిల్లలు కావడం వలన వీరి ప్రాణాలకు ఏ మాత్రంవిలువ లేదని పేర్కొన్నారు. ఈ మరణాలకు కారణం ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే. దీనికి ప్రభుత్వము, సంబంధిత ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలి.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఐ టిడిఏ పిఓలను తక్షణమే సస్పెండ్ చేయాలి,హాస్టళ్ళలో విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించే విధంగా మెనూని ప్రకటించి తక్షణమే అమలు చేయాలి డిమాండ్ చేశారు.అనారోగ్యంతో వున్న పిల్లలకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి సరైన వైద్యాన్ని, వారికి అదనంగా మెడికల్ ఫుడ్ ను అందించాలని,ప్రతి నెలా విద్యార్థులకు వారు విధిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అందుకోసం ప్రతి స్కూల్ కి ప్రతే కంగా వైద్యులను, పారామెడికల్ సిబ్బందిని తక్షణమే నియమించాలని,ప్రతి మండలానికి ఒక ప్రత్యేక స్టూడెంట్స్ అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని, ఇప్పటి వరకూ జరిగిన మరణాలపై తక్షణమే న్యాయ విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలిని, చిన్నారులను కోల్పోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారాన్ని ప్రకటించాలని, ఈ డిమాండ్స్ ను సాధించేవరకూ విద్యార్థులు, తల్లితండ్రులు, ఆదివాసీ సంగాలు ఆందోళనలు చేపట్టాలని, ఈ ఆందోళనలలో అన్ని సెక్షన్ల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ ఆందోళనలకు మా పార్టీ వి ఏ ఏ కమిటీ తరపున సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని సీపీఐ(మావోయిస్టు) విశాఖ–అల్లూరి–అనకాపల్లి డివిజన్ కమిటీ, కార్యదర్శి అరుణ ఆ లేఖలో పేర్కొన్నారు

నల్ల బెడ్జిలతో నిరసన

పాడేరు,.పీబ్రవరి 14, మేజర్ న్యూస్ :ఉద్యోగ.ఉపాధ్యయ.పెన్షనార్లు . రాష్ట్ర జే ఏ సి పిలుపు మేరకు. అల్లూరి సీతారామరాజు జిల్లా. పాడేరు తాలుకా యూనిట్. మరియు మండలలో. ప్రైమరి ఆరోగ్య కేంద్రలు. జిల్లా హెడ్ క్వార్టర్స్ పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యయ. పెన్సనర్ల అందరు నల్ల బ్యాడ్జిలతో నిరసనలు తెలుపుతూ విధులు నిర్వహించారు. తాలుకా కేంద్రలలో మెమొరండం సమర్పించారు.కావున.

రాజుపాలెంలో ఘనంగా సూర్యనారాయణ స్వామి కళ్యాణం

అనకాపల్లి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలం రాజుపాలెం గ్రామంలో వెలిసిన శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఈనెల 16న రథసప్తమి సందర్భంగా బుధవారం ఆలయ అర్చకులు దొడ్డిపట్ల కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ ఉష పద్మిని చాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి కళ్యాణం సామూహికంగా దంపతులచే ఘనంగా నిర్వహించారు. శ్రీ సూర్య భగవాన్ క్యూ కాంప్లెక్స్ దాత ప్రముఖ బిల్డర్ కాంట్రేగుల నాయుడు దంపతులు, పివి రమణ దంపతులు ప్రారంభించారు. భక్తులు తయారుచేసిన వివిధ రకాల పిండి వంటలు ఇంటి వద్ద తయారుచేసి గ్రామంలో సారి ఊరేగింపు నిర్వహించి స్వామివారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొణతాల బాబురావు, ఆలయ వైస్ చైర్మన్ కర్రి కోటేశ్వరరావు (కార్యదర్శి), గొల్లవిల్లి కోటేశ్వరరావు (నేవీ), కోశాధికారి గొల్లవిల్లి రామకృష్ణప్రసాద్ (బుజ్జి), గొల్లవిల్లి నర్సింగరావు, బండారు వెంకటరమణ, బండారు రమణ, బండారు ఆదిబాబు, గొల్లవిల్లి చిరంజీవి, గొల్లవిల్లి రామకోటేశ్వరరావు, సిదిరెడ్డి నూకరాజు, అందే బాబురావు, గొల్లవిల్లి వాసు, అందే తరకేశ్వరారావు, గొల్లవిల్లి రవికుమార్, రాంకుమార్, గొల్లవిల్లి రాజు, గొల్లవిల్లి నాగేశ్వరావు (మిల్లు)జగ్గారావు, కర్రి రవికుమార్, మామిడి సూరిబాబు, కరణం కేశవరావు, గొల్లవిల్లి త్రినాథ్, అగ్రహరపు వెంకటదొర, ఏలిశెట్టి ఆదిబాబ, పాల్గొన్నారు.

వైద్య పరంగా గిరిజనులను గాలికి వదిలేసిన వైసిపి ప్రభుత్వం

పాడేరు :ఫిబ్రవరి 14:మేజర్ న్యూస్ :గిరిజనులకు సరేన వైద్య సేవలు అందించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలంఐయి%శీ%దాని ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొట్టగుళ్లి. సుబ్బారావు అధ్యక్షతన జరిగిన శంఖరవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు మణి కుమారి విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పేరుకే పాడేరు జిల్లా ఆసుపత్రిగా ప్రకటించారని కనీస సౌకర్యములు కల్పించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందన్నారు. ఉమ్మడి జిల్లా విశాఖపట్నం లోని కెజిహెచ్ కి గిరిజన రోగులను పంపించిన అక్కడ పట్టించుకునే నాథుడే లేరని ఆవేదన వ్యక్తం చేశారు.104, 108, వ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తంగా ఉందని ఆరోపించారు.ఫీడర్ అంబులెన్స్ వ్యవస్థని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు,తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే గిరిజనుల ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్లి.సుబ్బారావు సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు మరియు యువతకి అవగాహన కల్పించారు. రానున్న ప్రభుత్వం తెలుగుదేశం మరియు జనసేన కలిపి మన ఆంధ్రప్రదేశ్ ని బంగారుబాటగా నడిపిస్తాయని అన్నారు.కావున రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర,డప్పోడి అప్పలస్వామి, సరమండ. తిరుపతి, రేమల.నాగరాజు డప్పోడి. భవాని, సరమండ. లక్ష్మమ్మ, లకే.తేజవతి,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

డ్రైవర్లు విధి దర్మం పాటించాలి

ప్రయాణికులకు భరోసా మీదే-సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్

పాడేరు:ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ : రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా స్థానిక పాడేరు ఆర్ టి సి డిపో , ఆర్టీసీ డిపో గ్యారేజీ వద్ద ముగింపు సభ నిర్వహించారు.ఈ కార్యక్రమం డిపో మేనేజర్ వేదుల శ్రీనివాసు, అధ్యక్షతన సభ నిర్వహించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి సిబ్బందికి విలువైన సందేశాలను ఇచ్చారు.ప్రతి డ్రైవర్రహదారిపై బస్సును సురక్షితంగా నడుపుతూ రోడ్డుపై ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా బస్సులో ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానంకు చేర్చాలని, వారికి భరోసా ఇవ్వాలని అన్నారు .ప్రతి డ్రైవర్ విధి ధర్మాన్ని పాటిస్తూ ప్రమాదరహితంగా వాహనాలను నడపాలని,

ప్రమాదాల వలన భారతదేశంలో ప్రతి 8 సెకండ్లకు ఒక ప్రమాదం జరుగుతుందని, గత సంవత్సరంలో మనదేశంలో 1,90,000 మంది ప్రాణాలు కోల్పోయారని, 4 లక్షల పై శాశ్వత అంగవైకల్యం పొందారని, నష్టపరిహారం 8 వేల కోట్లు పైబడి ఉందని, ప్రభుత్వము ప్రమాదాల పట్ల చర్యలు తీవ్రంగా తీసుకుంటుందని, హిట్ %ఉ% రన్ కేసులలో డ్రైవర్ నిర్లక్ష్యం నిరూపించబడితే 8 సంవత్సరాలు జైలు శిక్ష, ఆపైన జరిమానా కూడా ఉంటుందని తెలియజేశారు.అనంతరం సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ నవీన్ కుమార్ చేతుల మీదుగా యాక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్స్ కే . కొండబాబు, వి . చిన్నారావు, డి . శ్రీనివాసరావు ను సన్మానించి బహుమతి తో పాటు అవార్డులను ప్రధానం చేశారు.ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్ , ఆఫీస్ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు, సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది సుమారుగా 80 మంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

16న గుడ్ షెఫర్డ్ వార్షికోత్సవం

అనకాపల్లి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ : అనకాపల్లి పట్టణంలోనీ గుడ్ షెఫర్డు ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్థాపించి 46 సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా వార్షకోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించనున్నామని కరస్పాండెంట్ పాల్ దర్మదాస్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం స్కూల్ ఆవరణలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మా తండ్రి అయిన వినయానంద్ 1978లో ఈ స్కూల్ స్థాపించి తక్కువ ఫీజుతో ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ఈ గుడ్ షెఫర్డ్ స్కూల్ స్థాపించటం జరిగిందన్నారు. ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లుగా ఇతర దేశాల్లో స్థిరపడ్డారని, మా స్కూల్లో చదువుకున్న పదో తరగతి విద్యార్థులకు అప్పటి నుంచి ఇప్పటి వరకు నూరుకు నూరు శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరుగుతూ వస్తుందని పాల్ దర్మధాస్ తెలిపారు. 46 వ వార్షికోత్సవం ఈ నెల 16న శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభ మౌతుందన్నారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, డైట్ ఇనిస్టిట్యూట్ కరస్పాండెంట్ దాడి రత్నాకర్, జిల్లా ఎస్పీ మురళీకృష్ణ హాజరవుతారన్నారు. వార్షికోత్సవం సందర్భంగా గత వారం రోజుల నుంచి విద్యార్థులకు ఎటువంటి ఆటంకం కలగకుండా పాటలు, నృత్యాలతో పాటుగా విద్యను కూడా అందివ్వడం జరుగుతున్నదని తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా 30నిమిషాల ప్రోగ్రామ్ ప్రత్యేక ఆకర్షణీయంగా ఉంటుందన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్వతంత్ర సంగ్రామంలో తెల్లదొరలతో పోరాడిన ఘటన నాటకీయ రూపంలో విద్యార్థులచే ప్రదర్శించడం జరుగుతుందన్నారు. స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు.

తమను ఆశా కార్యకర్తలుగా గుర్తించాలి

పాడేరు,ఫిబ్రవరి 14:మేజర్ న్యూస్ :తమను ఆశ కార్యకర్తలు గా గుర్తించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాడేరుఐటిడిఏ గేటు ముందు కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ దీక్ష చేపట్టారు. వీరిదీక్ష కుసిఐటియు మద్దతు తెలిపింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్. సుందర్ రావు మాట్లాడుతూ.. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ సమస్యల పట్ల గతంలో అనేకమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రం అందజేస్తున్న తెలియజేసినప్పటికీ కనీసం పట్టించుకోన్న పాపం పోలేదని, కావున వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అందులో భాగంగానే ఐటిడిఏ గేటు వద్ద సామూహిక నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని అన్నారు.కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా కార్యకర్తలుగా గుర్తించి రూ 10 వేల రూపాయలు వేతనం చెల్లించాలని, ఆశా కార్మికులకు ఇస్తున్నటువంటి రాయితులని వర్తింప జేస్తూ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయశారు.లేని పక్షాన వారికి సంపూర్ణ మద్దతు నిస్తూ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్ సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఆశా కార్యకర్తలుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమానికి ఆశా జిల్లా ప్రధాన కార్యదర్శి వై మంగమ్మ, అధ్యక్షులు పి దాసమ్మ జిల్లా కమిటీ సభ్యులు పార్వతమ్మ కాంతమ్మ మోదకొండ, బేబీ రాణి లతో పాటు పాడేరు,జి మాడుగుల ,హుకుంపేట , పెదబయలు ,ముంచంగి మండలాల నుండి పాల్గొన్నారు.

బివికేలో సామూహిక అక్షరాభ్యాసం

జి.మాడుగుల,ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్: జి.మాడుగుల బివికే పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులకు వేద మంత్రాలతో సామూహిక అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో బివికే పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం

అనకాపల్లి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్: స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఆటో, టాక్సీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని పట్టణ ట్రాఫిక్ సిఐ పైడపునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యంగా ఆటోలు, టాక్సీలు తదితర వాహనాలు రహదారిలో ప్రయాణికులతో, ఇతర రవాణా సరుకులతో ప్రయానించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అర్టిఓ కేవీ ప్రకాశ్, ఎంవిఐ మురళి కృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి వద్దకే అత్యున్నత వైద్య సేవలు

- ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి

అనకాపల్లి, ఫిబ్రవరి 14, మేజర్న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డి నేతృత్వంలోని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పేద, మధ్య తరగతి వర్గాలందరికీ నాణ్యమైన, అత్యున్నత స్థాయి వైద్య సేవలను ఇంటి వద్దకు అందుబాటులోకి తీసుకువచ్చారని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి పేర్కొన్నారు. 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత జానకి రామరాజు ఆధ్వర్యంలో 82 వ వార్డు పరిధిలోని 4 వ సచివాలయం ఉడ్ పేట పాఠశాల ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష – 2 వైద్య శిబిరాన్ని బుధ వారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ సత్యవతమ్మ మాట్లాడుతూ శిబిరంలో వైద్య నిపుణులు అందరికీ ఉచితంగా పరీక్షలు చేసి, మందులను అందజేస్తున్నారన్నారు. శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు. త్వరలోనే అనకాపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నామని అన్నారు. 82 వ వార్డ్ కార్పొరేటర్ మందపాటి సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో పేదలకు అన్ని విధాలుగా ఆదుకోవడమే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు మాట్లాడుతూ అన్ని సంక్షేమ పథకాలు పేదలందరికీ సక్రమంగా అందాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఎన్నుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాల అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాంట్రేగుల విష్ణుమూర్తి, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాజుల రమేష్, 84వ వార్డు ఇన్చార్జ్ కోరుకొండ రాఘవ, డాక్టర్ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ముందుగా శిబిరంలో రోగులకు ఎంపీ వైద్యపరీక్షలు చేసి సేవలు అందించారు. పరీక్షల రిపోర్టులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పలక సత్యనారాయణ, బుద్ధ భాస్కర్ రావు, యువజన అధ్యక్షుడు ఉగ్గిన అప్పారావు, కారుకుండి కన్నా యాదవ్, నాగులపల్లి వీర్రాజు, కూంట్రపు సత్తిబాబు, గౌరీపతి మాస్టారు, కోన ఉమా, సకురు చంద్రం, చవితిని నూకరాజు, కన్నా, చింతారాంజి, రేబాక స్వామి, పేళూరి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

తహసీల్దార్ వారి కార్యాలయం గాజువాక

యుఎల్సి -ఎన్ఓసీ 20121-2018

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ ఆసూరు శ్రీనివాసరావు తండ్రి : పాపారావు (లేటు) క్రింద పట్టికలో తెలిపిన భూమికి (ఎన్ఓసీ) నిరంభ్యతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసిందిగా కోరియున్నారు

గ్రామము	ప్లాట్ నెం.	సర్వే నెం.	విస్తీర్ణం
తుంగ్లాం	79	71-2డి2బి	425 చదరపు గజములు

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగాతెలియజేయవలసిందిగా కోరడమైనది

తహసీల్దార్, గాజువాక

సమస్యలు పరిష్కరించనట్లైతే సమ్మెకు వెనుకాడేది లేదు

- ప్రభుత్వానికి ఉద్యోగులు అల్టిమేటం
- కొత్తూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు ఆందోళన

కొత్తూరు, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం మొండివైఖరి అవలంభిస్తోందని,అందుకు నిరసనగా ప్రత్యక్ష ఆందోళనలు చేపట్టనున్నట్లు ఏ పి జె ఎ సి కొత్తూరు తాలూకా అధ్యక్షులు అల్లు తిరుపతిరావు వెల్లడించారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెఎసి ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. అనంతరం డెప్యూటీ తహసీల్దార్ సత్యన్నారాయణ కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా తిరుపతిరావు ఉద్యోగులు నిద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరి కి నిరసనగా ప్రత్యక్ష కార్యాచరణ చేపట్టాల్సివచ్చిందని ఆయన అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల నుండి ప్రభుత్వానికి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు ఎంతో సహకరిస్తున్నప్పటికి ప్రభుత్వంలో ఎటువంటి స్పందన లేకపోవడంతో పోరుబాట పట్టక తప్పడం లేదని తిరుపతి రావు అన్నారు. 12వ పి ఆర్ సి ప్రకటించి అందులో ముప్పై శాతం ఐ ఆర్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు.జిపియస్ /సిపియస్ రద్దుచేసి వెంటనే ఓ పి యస్ ను అమలు చేయాలాని కోరారు.పెండింగ్ లో ఉన్న రెండుడి ఎ లు వెంటనే విడుదల చేయాలని, సిపియస్ వారికి డి ఎ బకాయలు 90 శాతం నగదు రూపం లో చెల్లించాలని డిమాండ్ చేశారు.11వ పి ఆర్ సి ఎరియర్స్ బకాయలు, పి యఫ్, ఎ పి జీయల్ ఐ క్లేమ్స్ మెడికల్ రీంబార్స్ ను వెంటనే చెల్లించాలన్నారు.పెన్షర్స్ కు అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ 70-75 ఏళ్ల మధ్య నున్న వారికి 10 శాతం, 75-80 ఏళ్ల వారికి 15 శాతం మంజూరు, కాంట్రాక్ట్ ఉద్యోగులందర్నీ రెగ్యులర్ చేయాలన్నారు.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి పనికి సమానమైన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల నియామకాలలో అప్రంటిష్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ, పంచాయితీ రాజ్ ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయాలన్నారు.పదవీ విరమణ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వాయిదాలు లేకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా ఒకటవ తేదిన జీతాలు ,పెన్షన్లు చెల్లించాని కోరారు. ఈ నెల 12 నుండి 27 వరకు ప్రత్యక్ష కార్యాచరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు.కార్యదర్శి జానకి రామయ్య ఎ యస్ ఓ బాలరాజు, వెంకట రమణ, సివిల్ సప్లై డి టి రవి,ఆర్ యస్ డిటి అనంత్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ మార్గంలో ఎదిగిన మహానేత సంజీవయ్య

- సాంఘిక సంక్షేమ శాఖ డిడి విశ్వ మోహన్ రెడ్డి
- జిల్లా ఖజానా అధికారి రవికుమార్

శ్రీకాకుళం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: అంబేద్కర్ ఆశయ మార్గంలో ఎదిగిన మహానేత సంజీవయ్య, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి పనిచేసిన దామోదర సంజీవయ్య నేటి యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా సాంఘీక సంక్షేమ శేఖ డీ డీ విస్వమోహన రెడ్డి, జిల్లా ఖజానా అధికారి రవికుమార్ అన్నారు. బుధవారం శ్రీకాకుళంజిల్లా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సంజీవయ్య 104 వ జయంతి వేడుకల్లో భాగంగా నగరంలోని పాలకొండ రోడ్ లో ఉన్న సంజీవయ్య పార్కులో జరిగిన ఈ కార్యక్రమానికి.. సాంఘీక సంక్షేమ శేఖ డీ డీ విస్వమోహన రెడ్డి, జిల్లా ఖజానా అధికారి రవికుమార్, అంబేద్కర్ ఇండియా మిషన్ రాష్ట్ర సైనిక్ కన్వీనర్ తైక్వాండో శ్రీను , శ్రీకాకుళం జిల్లా దళిత జేఏసీ కన్వీనర్ జిల్లా అధ్యక్షులు కంట వేణు,దామోదర సంజీవయ్య విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాంఘీక సంక్షేమ శేఖ డీ డీ విస్వ మోహన రెడ్డి, జిల్లా ఖజానా అధికారి రవికుమార్ మాట్లాడుతూ సంజీవయ్య నిరాడంబరుడని, రాజకీయాలకు మారుపేరుగా నిలిచారని ఆయన అన్నారు. సంజీవయ్య ఉమ్మడి రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా పదవి నిర్వహించినప్పటికీ ఆయన అవినీతి లేని రాజకీయాలు అందించారని పేర్కొన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజాప్రతినిధులు, నాయకులు సంజీవయ్య ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. దామోదరం సంజీవయ్య ఒకప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి అని, విలువలకు కట్టుబడి బతికిన అతి కొద్దిమంది రాజకీయనాయకుల్లో ఒకరని నేటితరానికి తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రిగా, ముఖ్యమంత్రిగా, అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా దాదాపు మూడు దశాబ్దాల పాటు ఎన్నో పదవులు నిర్వహించిన సంజీవయ్యకు చనిపోయే నాటికి ఉన్నది ఒక పాత ఫియెట్ కారు, రూ.17,000 బ్యాంకు బ్యాలెన్స్ మాత్రమేనంటే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదన్నారు. ప్రజలు కట్టబెట్టిన అధికారాన్ని స్వప్రయోజనాలకు వాడుకో కూడదన్న నియమానికి కట్టుబడ్డ నేత సంజీవయ్య అని పేర్కొన్నారు. కనీసం సొంత ఇల్లు కూడా లేదంటే ఆయన నిజాయితీని అర్థం చేసుకోవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో దామోదర సంజీవయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కంట వేణు, దళిత నాయకులు బోసు మన్మధ రావు,పెయ్యలా చంటి, పురుషోత్తం రాంబాబు, చీర రాజేశ్వరి, సంతు, పంకు మురళి తదితరులంతా పాల్గొన్నారు.

ప్రాణాలతో చాలగటం ఆడుతున్న ఎలక్ట్రికల్ అధికారులు

జలుమూరు, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: జలుమూరు మండలలో తిమడాం గ్రామంలో రామాలయం దగ్గర గల రైస్ మిల్లుకు ఆనుకొని ఉన్న ఎలక్ట్రికల్ స్తంభం ఐరెన్ ఉండగా పైన ఉండే యాంగులర్ విరిగిపోయింది దానికి అంటుకొని ఉన్న ఎలక్ట్రికల్ లైన్ స్తంభంనికి అట్టుకుంట్లు ఉన్నవి అ స్తంభంనికి కరెంట్ సప్లే జరుగుతున్నట్లు కనిపిస్తుంది, అటువైపు నిత్యం చిన్నపిల్లలు, పెద్దవారు, మూగజీవులు తిరుగుతూ ఉంటారు కానీ ఇంతవరకు ఒక ప్రాణం పోలేదు, ఏదైనా ప్రాణం పోతే కానీ అధికారులు పంటిచుకోరు, ఏదైనా ప్రాణం పోతే చూదాం అన్నట్లు ఉన్న ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్, మిల్లు ఓనర్ పలుమార్లు చెప్పిన స్పందన కరువైంది ఏదైనా పెద్ద సమస్య వచ్చినప్పుడు హడావిడి చేస్తారు కానీ ముందుగా దాన్ని పరిష్కరిచే మార్గాన్ని చూడాలి కానీ ప్రాణం విలువ తెలియట్లులేదు అంటున్నారు అక్కడ ఉన్న ప్రజలు, ఈ ఒక్కటేకాదు మరో చోట స్తంభం విరిగింది విషయం కూడా లైన్ మెన్ మరియు పై అధికారులకు చెప్పడం జరిగింది కానీ మాకేంటి అన్నట్లు వ్యవహారిస్తున్నారు, కావున ఉన్నతస్థానంలో ఉన్న అధికారులు స్పందించి ఇలాంటి తప్పిదములు మరలా జరగకుండా వెంటనే పరిష్కరించాలని ఇక్కడ ఉన్న ప్రజలు వేడుకుంటున్నారు,దయచేసి మూగ జీవులకు లేదా ప్రజలకు ప్రాణాలకు హాని కలగకుండా చూడాలని ప్రజలు మరోఒక్కసారి ప్రార్థిసున్నారు.

సింగంవలస గ్రామంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ

సారవకోట, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం 'వైసీపీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని జగన్ పాలనపై ఏ వర్గం కూడా సంతృప్తిగా లేదు. ఆ పార్టీకి ఇవే చివరి ఎన్నికలని సారవకోట మండలం టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు. సారవకోట మండలం క్లస్టర్ సిక్స్ పరిధిలో కుమ్మరగుంట పంచాయతీ సింగంవలస గ్రామంలో నరసన్నపేట టిడిపి ఇంచార్జ్ బొగ్గు రమణమూర్తి ఆదేశాల మేరకు బాబు షూటి భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు. సారవకోట మండలంలో టిడిపి ప్రభుత్వంలో అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో గెలిపించడంతో పాటు సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకుఎళుతున్నామని రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన విజయం ఖాయమ'ని కత్తిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సూరపు శ్రీనివాసరావు, టోంపాలా చిన్నారావు, తొంప రాజేష్, జన్ని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తులు నాభార్డ్ ద్వారా మార్కెటింగ్

మెట్టూరు బిట్ 3లో రూరల్ హాట్‌కు భూమిపూజ

కొత్తూరు, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 3లో నాభార్డ్ ఆర్థిక సహాయంతో చిన్నయ్య ఆదివాసీ వికాస్ కేంద్రం - వంశధార రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రూరల్ హాట్ నిర్మాణం చేపట్టనున్నట్లు నాభార్డ్ డి డి యం వరప్రసాద్ కుమార్ వెల్లడించారు.మెట్టూరు బిట్ 3 పదిహేను లక్షల రూపాయలు వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న రూరల్ హాట్ భవనానికి బుధవారం ఆయన సంఖస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ వికాస్ కేంద్రం డైరక్టర్ పడాల లీషా మాట్లాడుతూ రైతులు ఉత్పత్తి చేసిన ఉత్పత్తులు దళారీలు బారిన పడకుండా మార్కెటింగ్ చేసుకోడానికి, రైతు సుస్థిర కోసం రూరల్ హాట్ ద్వారా సంత ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. నాభార్డ్ డిడియం వరప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఈ రూరల్ హాట్ నిర్మాణం చేయడం వలన మెట్టూరు బిట్ 3పరిధిలో ఉన్న రైతులే కాకుండా ఆరు కిలో మీటర్లు దూరంలో గల గిరిజనేతరులు కాకుండా గిరిజనులు పండించే ఉత్పత్తులు మద్దత్తు ధర వచ్చేవరకు ఇందులో నిల్వ చేసుకోవచ్చునని ఆయన అన్నారు. వ్యాపార సముదాయం, గోదాంలు నిర్మాణం చేయడం జరుగు తుందని అన్నారు. హార్టికల్చ ర్ శాఖ ద్వారా కోల్డ్ స్టోరేజ్ మరియు కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగు తుందని ఈ సందర్భంగా వెల్లడించారు. మెట్టూరు బిట్ 3గ్రామాన్ని దేశంలో మోడల్ విలేజ్‌గా తయారుచెయాలంటే మీ అందరి సహకారం కావాలన్నారు. వంశధార యఫ్ పి ఓ ఈ ఏడాది ఖరీఫ్ లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు , పురుగుమందులు సరైన సమయం లో రైతులకు అందించడానికి చర్యలు చేపట్టినట్లు నాభార్డ్ డిడియం వరప్రసాద్ వెల్లడించారు. మెట్టూరు బిట్ 3 సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో నిర్మించే రూరల్ హాట్ ద్వారా ఎక్కువ మంది రైతులకు ప్రయోజనం చేకూర్చడానికి పంచాయితీ నుండి పూర్తి సహాయ సహకారాలు చిన్నయ్య ఆదివాసీ వికాస్ కేంద్రానికి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో నాభార్డ్ డిడియం వరప్రసాద్, వికాసకేంద్రం డైరక్టర్ పడాల లీషా, సర్పంచ్ శ్రీనివాసరావు, వైస్ సర్పంచ్ వావిలిపల్లి అనురాధ, మన్యదీపిక సి ఇ ఓ కైలాస్ సాహు ,గేదెలఅప్పలనాయుడు, పిన్నింటి రాజగోపాలరావు, గొర్లె శాంతి, సిఇఓ లు డి శాంతి, సవర తులసీ , కొ ఆర్డినేటర్లు తౌడు, ధర్మరాజు, మీసాల చినబాబు తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా గదర్ 2

శ్రీకాకుళం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఎమోషనల్ ఎంటర్టైనర్ గదర్ 2, ఫిబ్రవరి 18 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు, జీ తెలుగులో ప్రసారం కానున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు. అనిల్ శర్మ దర్శకత్వంలో 2001లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'గదర్: ఏక్ ప్రేమ్ కథ'కు సీక్వెల్గా ఈ సినిమా తెరకెక్కిందని బాలీవుడ్ యాక్టర్స్ సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ నటించిన ఈ చిత్రం 1971 ఇండో-పాకిస్థాన్ యుద్ధంలో తారా సింగ్ (సన్నీ డియోల్)ప్రయాణమే ప్రధాన ఇతివృత్తంగా తెరకెక్కిందని . జైలులో ఉన్న తన కుమారుడు చరణ్జీత్సింగ్ (ఉత్కర్ష్ శర్మ) ను రక్షించడానికి పాకిస్థాన్ నుంచి తిరిగివచ్చిన తారా సింగ్ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడు అనేది ఈ సినిమా కథని .థియేట్రికల్ రిలీజ్సక్సెస్ తర్వాత ఫిబ్రవరి 18న సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్న 'గదర్ 2' ప్రేక్షకులకు అదిరిపోయే వినోదాన్ని పంచడానికి సిద్ధమైందన్నారు.

శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో
వసంత పంచమి వేడుకలు

- ఘనంగా సరస్వతీ పూజ, సామూహిక అక్షరాభ్యాసాలు
- 110 మంది విద్యార్థులకు ఉచిత అక్షరాభ్యాసం

నరసన్నపేట, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణం మారుతి నగర్ రెండవ వీధిలోని శ్రీ జ్ఞాన జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల, జేమ్స్ ప్లే స్కూల్ ఆవరణలో శ్రీ వసంత పంచమి సందర్భంగా నిర్వహించిన సరస్వతి పూజలో 110 మంది చిన్నారులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాసాలను వేద పండితులు సుబ్రహ్మణ్య స్వామి పంతులు, సర్వేశ్వర శర్మ పంతులు, గురువులు సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రతి ఏటా సరస్వతి దేవి ఆవిర్భవించిన శ్రీ పంచమి సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉచిత సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్య సభ్యులు బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి,తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చోడవరం ప్రాథమిక పాఠశాలలో
వసంత పంచమి వేడుకలు

నరసన్నపేట, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం చోడవరం ప్రాథమిక పాఠశాలలో శ్రీ వసంత పంచమి సందర్భముగా ప్రధానోపాధ్యాయులు రాజాపు దమయంతి ఆధ్వర్యంలో పాఠశాలలో సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం 1వ తరగతి ప్రవేశం కొరకు విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కార్యకర్త అడపా సౌమ్య పాల్గొన్నారు.

17 సూర్య శ్రీకాకుళం

బాల్యం బహు బంగారం
పాటించాలి విధి విధానం

బాల్య సౌరక్షణాధికారి నాగమణి

పోలాకి, ఫిబ్రవరి 14, మజర్‌న్యూస: మానిషక బాల్యం బంగారం లాంటిదని కాపాడవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని బాల్య సంరక్షణ అధికారి కె. నాగమణి ఉద్ఘాటించారు. తెలిసో తెలియక ఆర్థిక కారణాలతో బాల్యం నిరాదరణ కు గురవుతుందని ఆమె ఆవేదన చెందారు. నరసన్నపేట ప్రాజెక్టు పరిధిలో పోలాకి ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం మండల కమిటీ చైర్మన్ ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగినాయుడు అధ్యక్షతన జరిగిన బాల్య సంరక్షణ శిబిరములో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో బాల్య దశలో కాపాడుకొనే విధానాన్ని డిటి శ్రీనివాసరావు వివరించారు.ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ ఉష శ్రీ వైసిపి మండల అధ్యక్షులు కనితి కృష్ణారావు అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి సూపరిండెంట్ ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనిక ఉద్యోగుల
సంక్షేమ భవనానికి శంకుస్థాపన

నరసన్నపేట, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణంలో బుధవారం సత్యవరం జంక్షన్ వద్ద పైడితల్లి అమ్మవారి ఆలయ రోడ్డులో మాజీ సైనిక ఉద్యో గుల సంక్షేమ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇం చార్జ్ యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. మాజీ సైనిక ఉద్యోగుల అభ్యర్థన మేరకు ఇటీవల భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. ఆ స్థలంలో భవనాన్ని నిర్మించేందుకు మాజీ సైనికు ఉద్యోగులు కార్యాచరణలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ పీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ ప్రతినిధి చింతు రామారావు, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, పంచాయతీ ఈవో సవర చిన్నారావు, యూనియన్ అధ్యక్షుడు యాళ్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం పథకం బాగోలేదని విద్యార్థులు ఆందోళన

టెక్కలి, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం రావివలస గ్రామంలో ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం బాగోలేదని పాఠశాల విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. విద్యార్థుల యొక్క పిలుపు మేరకు టెక్కలి ఏబీవీపీ కార్యకర్తలు పాఠశాలను పరిశీలించడం జరిగింది. పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను విద్యార్థులను అడిగితెలుసుకోని విద్యార్థులతో పాఠశాల ఆవరణలో ధర్నా చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థి కడుపునిండా తినాలని మంచి ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం ను ఈ పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వం చేసిన మంచి కార్య క్రమం ను పక్క దారి పట్టిస్తున్నారు అని బోజనాలుఏమి బాగోలేదని ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొన్ని మురళి స్కూల్ సిబ్బంది పై మండి పడ్డారు, మధ్యాహ్నం భోజన పథకం సరిగా అందించ నీ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టెక్కలి ఎంఈఓ తులసి రావు కు తెలియజేయడం జరిగింది. దీనిపై వెంటనే చర్యలు తీసుకుంటామని ఎంఈఓ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొన్ని మురళి, మదన్,అరవింద్, సంతు, గంగాధర్, ప్రసాద్, మొదలైన విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

రహదారి భద్రతా
మాసోత్సవాల ముగింపు వేడుకలు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: జిల్లా ప్రజా రవాణా శాఖ, శ్రీకాకుళం జిల్లా ఆధ్వర్యంలో శ్రీకాకుళం-1 డిపో గ్యారేజీ ఆవరణలో రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు వేడుకుల కార్యక్రమం శ్రీకాకుళం 1వ డిపో మేనేజర్ శ్రీ మల్లికార్జున రాజు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ గంగాధర రావు , ఎం.వి.ఐ., రవాణా శాఖ, అవతారం, ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్, శ్రీకాకుళం, కె. కిరణ్ కుమార్, సి.ఎం.ఓ., శ్రీకాకుళం వారు పాల్గొన్నారు. గత నెల 15వ తేదీన ప్రారంభమైన రహదారి భద్రతా మాసోత్సవాలలో వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. డ్రైవర్స్ డే ,ఫ్యామిలీ కౌన్సిలింగ్ డే, వాహనాల మరమ్మత్తులు నిర్వహణ, స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహణ, రక్షణాత్మక డ్రైవింగ్ పై పాఠశాల కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారిలో రహదారి నిబంధనలపై అవగాహన కలిగించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. అలాగే ముఖ్య అతిథులైన గంగాధర్ రావు మాట్లాడుతూ రహదారిపై వాహనాలను ఏకాగ్రతతో నడపాలని, గతంలో జరిగిన ప్రమాదాలను విశ్లేషించగా నిర్లక్ష్యం వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే ట్రాఫిక్ సిఐ అవతారం గారు మాట్లాడుతూ సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ఆల్కహాల్ సేవించి వాహనం నడప రాదని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తెలియజేసినారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు ప్రతి సంవత్సరం చేయించుకోవాలని మానసిక ఆనందం కలిగి ఉండాలని యోగా చేయాలని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ప్రమాద రహిత రికార్డు కలిగిన ముగ్గురు డ్రైవర్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు, నగదు కూడా బహూకరించారు. శ్రీకాకుళం-1 శ్రీకాకుళం-2, పలాస, టెక్కలి డిపోలలో సుదీర్ఘ కాలము ప్రమాద రహిత రికార్డు కల్గిన డ్రైవర్లకు నగదు మరియు ప్రశంసా పత్రంతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ రాజు, పర్సనల్ ఆఫీసర్ పి.కృష్ణవేణి, నాలుగు డిపోల డిపో మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది, అన్ని అసోసియేషన్ల ప్రతినిధులు, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యా యులు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటింగ్ యంత్రాలపై
అవగాహన పెంచుకోవాలి

జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్

శ్రీకాకుళం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ఆయా రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో 33వ వారపు సమావేశంలో భాగంగా ఈవీఎంలు, వివి ప్యాట్లు, కంట్రోల్ యూనిట్లపై అవగాహన కల్పించేందుకు భారత ఎన్నికల సంఘం ముద్రించిన ప్రత్యేక హ్యాండ్ బుక్ ను ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. పోలింగ్ నిర్వహణ మొదలు, సాంకేతిక అంశాలు, ఆయా పరికరాల పూర్తి వివరాలు హ్యాండ్ బుక్ లో ఉంటాయని, వీటిలో ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని కోరారు. ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఈసీఐ నిబంధనల మేరకు వీటిని ఉచితంగా అందజేస్తామని చెప్పారు. ఈవీఎంల సహాయంతో ఓటింగ్ ప్రక్రియ, అలాగే వివి ప్యాట్ లపై ప్రజలకు అవగాహన కల్పించడం లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా సంచార ప్రదర్శన వ్యాన్లతో ఆయా పరికరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. డెమో ఈవీఎంల ద్వారా స్వయంగా ఓటు వేసి తమ అనుమానాలను ఓటర్లు నివృత్తి చేసుకుంటారని చెప్పారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం. గణపతిరావు, రౌతు శంకరరావు (వైయస్సార్సీపి), పి.ఎం.జే.బాబు (టిడిపి), దేసెళ్ళ మల్లిబాబు (కాంగ్రెస్), సురేష్ బాబు సింగ్ (బీజేపీ), డి.గోవింద రావు (సిపిఎం) తదితరులు పాల్గొన్నారు.

16న గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపు

బొబ్బిలి, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: సంయుక్త కిసాన్ మోర్చా. అఖిలభారత కార్మిక సంఘాల ఐక్యవేదికలు ఫిబ్రవరి 16న గ్రామీణ భారత్ బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంగా బందును విజయవంతం చేయాలని బుధవారం పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో రైతు కూలీ సంఘం (ఆం.ప్ర), పట్టణ కళాసి సంఘం సంయుక్తంగా పిలుపునిచ్చాయి. ఈ మేరకు రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ 18 నెలలపాటు దేశ రైతాంగమంతా, ముఖ్యంగా ఉత్తర భారత రైతాంగం 700 మంది పైగా ప్రాణాలు కోల్పోయి సాగించిన పోరాటం తర్వాత మూడు నల్ల చట్టాలను రద్దు చేశాను అని చెప్పిన మోడీ ప్రభుత్వం, ఇప్పుడు మరలా అదే నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలులోకి తీసుకొస్తున్నదని మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ తో తేటతెల్లమయింది అని అన్నారు. భారత ఆహార సంస్థ, కేంద్ర గిడ్డంగుల సంస్థ గిడ్డంగులను ఇప్పటికే ఆదానిలకి కట్టబెట్టిందని ఇప్పుడు వ్యవసాయ రంగం అంతటిని కార్పొరేట్లకు అప్పజెప్పడానికి చూస్తుందని అన్నారు. ఎంతోమంది రైతులు రుణభారంతో ఆత్మహత్య చేసుకున్న రైతుల రుణాలను రద్దు చేయని ప్రభుత్వాలు బడా కార్పొరేట్ల 14 లక్షల కోట్ల అప్పులను మాత్రం రద్దు చేశారు ఇదీ ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధని అన్నారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరను ప్రకటించడం లేదని ఇటువంటి ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జరుగుతున్న గ్రామీణ భారత్ బందులో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణకళాసి సంఘం అధ్యక్షులు భోగాది అప్పలస్వామి మాట్లాడుతూ ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లని తీసుకొచ్చారని ఇవి కార్మికుల శ్రమను ఫ్యాక్టరీ యజమానులు దోపిడీ చేసే విధంగా ఉన్నాయని వీటిని రద్దు చేయాలని, కనీస వేతనాన్ని 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి రైతుకుల సంఘం, పట్టణ కళాసి సంఘం నాయకులు రాజు, అప్పారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యతమే పోలుపల్లి పైడితల్లి అమ్మవారి అభివృద్ధికి చర్యలు

రూ.50 లక్షల వ్యయంతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పూసపాటిరేగ, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: ప్రతి ఏటా పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతరకు భక్తులు కోటెత్తుతున్నందున భక్తుల సౌకర్యార్థం పోలిపల్లి అమ్మవారి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. భోగాపురం మండలంలోని పోలిపల్లి గ్రామంలో పైడితల్లి అమ్మవారి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం ను ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు లాంఛనంగా బుధవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వేదమంత్రోచరణ మధ్య స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే బడ్డుకొండ ప్రత్యేక పూజలను నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందారు. అనంతరం అమ్మవారి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ సిజిఎఫ్ నిధులతో రూ. 50 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు పూర్తి చేయడంతో ఎమ్మెల్యే బడ్డుకొండ చేతుల మీదుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ అమ్మవారి దర్శనాలకు ప్రతి ఏటా భక్తులు పెరుగుతున్నందున అమ్మవారి పున విగ్రహ ప్రతిష్ట చేయాల్సి వచ్చిందని, విగ్రహ ప్రతిష్ట తో పాటు మౌలిక సదుపాయాల కల్పన ద్వారా భక్తులు ప్రత్యేక దర్శనాలను చేయించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి ప్రతినిధి పడాల భాను ప్రకాష్ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు

వంగర, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: పంచమి సందర్భంగా మండల కేంద్రమైన వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ హైస్కూల్లో సరస్వతీ దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. విద్యార్తులు సరస్వతీ దేవి శ్లోకములు చదివి వినిపించారు. చిన్నారులు సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నూతన అక్షర అభ్యాస పూజలు నిర్వహించారు.అనంతరం ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈశ్వర రావు ప్రసంగిస్తూతెలుగు పంచాంగం ప్రకారం, ప్రతి సంవత్సరం మాఘ మాసంలో శుద్ధ పంచమిని వసంత పంచమి లేదా మదన పంచమి అంటారన్నాజిరు. ఈ పవిత్రమైన రోజు సరస్వతీ దేవికి అంకితం చేయబడిందనీ, ఈ పర్వదినాన తెలుగు రాష్ట్రాల్లోని బాసర, కొలనుభారతి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారనిపెర్కొన్నారు. ఈ సందర్భంగా వసంత పంచమి విశిష్టత గురించి ఆయన వివరించారు.పురాణాల ప్రకారం చదవుల తల్లి సరస్వతీ దేవి పుట్టిన రోజు అయినందున వసంత పంచమిని సరస్వతి పంచమి అని అంటారుగా వర్ణించారు. ఈ పర్వదినాన విద్యాభ్యాసం ప్రారంభిస్తే ఉన్నత విద్యావంతులు అవుతారని చాలా మంది నమ్ముతారని, ఈ ఏడాది ఫిబ్రవరి 14వ తేదీన వసంత పంచమి వచ్చిందన్నారు.అందుకే ఈరోజున తమ చిన్నారులకు ప్రత్యేకంగా సరస్వతీ ఆలయాల్లో పూజలు చేయిస్తారన్నారు.ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర ఆలయంలో ఈ ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారనీ,ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కొలనుభారతి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు.తెలుగు రాష్ట్రాల్లో సరస్వతీ దేవి పూజకు మొదటి ప్రాధాన్యత ఇస్తారని అన్నారు. ఇంట్లోనే కాకుండా పాఠశాలలు, కళాశాలల్లోనూ సరస్వతి పూజను నిర్వహిస్తారని, ఇదే రోజు శ్రీ విష్ణుమూర్తిని పూజించే సంప్రదాయం కూడా ఉందన్నారు. ఈ పవిత్రమైన రోజున సూర్యోదయం కంటే ముందే నిద్ర లేచి స్నానం చేసి, పసుపు బట్టలు ధరించి, ధూప దీపం, నైవేద్యంతో పాటు కుంకుమతో అభిషేకం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సర్పంచ్ కడగల.భారతి, ఎం పిటిసి కే.పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎపి పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల

సంఘ క్యాలెండర్, డైరీ లను ఆవిష్కరణ

ఎంపిపి లక్ష్మీ వేణుగోపాల్ నాయుడు

బొబ్బిలి, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: బొబ్బిలి మండల ప్రజా పరషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీను బొబ్బిలి మండల ఎంపీపీ శ్రీ శంబంగి లక్ష్మి, వేణు గోపాల నాయుడు చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శంకిలి శాంత కుమారి,ఎంపిడిఓ పి.రవికుమార్, ఈఓపిఆరడీ అల్లు భాస్కరరావు, సిబ్బంది గోపి, శ్రీనివాసరావు, మురళి, చుక్క శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో 42 విద్యార్థులకు అక్షరాభ్యాసం

లక్కవరపుకోట, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ఉన్న శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో 42 మంది విద్యార్థులకు వేద పండితులు అక్కాజోష్యుల శ్రీహరిశర్మ అక్షరాభ్యాసం చేయించారు. ఆ పాఠశాల ప్రిన్సిపాల్ యస్ వి రమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలిత కరస్పాండెంట్ సంగం వెంకటప్రదీప్ , హారిక దంపతుల చే సరస్వతీదేవి పూజ, హెూమం చేయించారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ రాజు మాస్టర్, ఉపాధ్యాయులు డి రామసత్యం, ఎం సత్యనారాయణ, టి శ్రీనివాస రావు, పి వెంకటరావు, ఎ మంజులత, కె కల్పన, కె కనకలక్ష్మి, కె కనకమహాలక్ష్మి, ఎస్ అశ్విని, భవాని, వి పైడిరాజు, కె వెంకటలక్ష్మి, జి ఛాయ, జి హేమ, జి సంధ్య, విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ కోట హాస్టల్ జంక్షన్

ఆంజనేయ స్వామి గుడిలో హుండీ చోరీ

లక్కవరపుకోట, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: మండల కేంద్రం లోని ఎల్ కోట విశాఖ అరకు ప్రధాన రహదారి ప్రక్కన హాస్టల్ జంక్షన్ వద్ద మండలం లోనే అతి పెద్ద ఆంజనేయ స్వామి విగ్రహాము వద్ద భక్తులు కానుకలు వేసేందుకు ఏర్పాటు చేసిన హుండీని మంగళ వారం రాత్రి ఎవరో గుణపాలతో తాళాలు పగల గొట్టి చోరీ చేసారు అని ఆలయ కమిటీ సభ్యులు తరిని వెంకట రమణ పోలీసులకు బుధవారం పిర్యాదు చేసారు హుండీ లో 10 వేలు వరకు నగదు ఉండవచ్చని ఫిర్యాదులో పేర్కొన్నారు నడి రోడ్డు మీద వున్నా ఆలయం హుండీ లో చోరీ జరగడం ఆందోళన కలిగిస్తుంది అని అన్నారు చుట్టూ షాప్స్ వున్నాయి వాటిలో విలువైన సామానులు నగదు కూడా ఉండవచ్చని ఈ దొంగతనముతో షాప్స్ యజమానులు షాప్స్‌లో దొంగలు దూరుతారేమో అని భయ పడుతూన్నా రన్నారు పోలీస్ లు ఈ విషయము తెలిగ్గా తీసుకోకుండా దొంగలని పట్టుకొని శిక్షించాలని పోలీసులని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్

బిల్లులను తక్షణమే పరిష్కరించాలి

బొబ్బిలి ఆర్డీవో సాయిశ్రీ కి వినతిపత్రం అందజేస్తున్న ఎపి జెఏసి

బొబ్బిలి, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల కు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ బుధవారం బొబ్బిలి ఆర్డీవో సాయిశ్రీ కి జెఏసి నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ మేరకు వారు మాట్లాడతూ ఉద్యోగుల ఉపాధ్యాయులు సరెండర్ లీవ్, మెడికల్ రీయింబర్స్మెంట్, ఎపి జిల్ ఐ, డిఏ బకాయిలు, జిపిఎఫ్ వంటి పెండింగ్ బకాయిలు మరియు పిఆర్ సి వంటి సమస్యలను పరిష్కరించాలని జె.ఎ.సి.కార్యదర్శి రామారావు, ఉపాధ్యాయ సంఘాలు జె.సి.రాజు జలవనరుల శాఖ నుండి గొల్లపల్లి.రామారావు, మెడికల్ డిపార్టుమెంటు కె.కర్ణ, బలరాం సుగర్ కెన్ డిపార్టుమెంటు నుండి బంకురు ప్రసాద్, గవర్న మెంట్ ఐ.టి.ఐ. నుండి రామసత్యం, యుగంధర్రా, రామ లప్పడు పంచాయతీ డిపార్టుమెంటు నుండి చుక్క శ్రీను మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమ మే వైఎస్ఆర్ ప్రభుత్వ ధ్యేయం

బొబ్బిలి ఎమ్మెల్యే సేంపింగి వెంకట చిన్నప్పలనాయుడు

రామభద్రపురం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనే కార్యక్రమం చేస్తుందని బొబ్బిలి ఎమ్మెల్యే చంపింగి వెంకట చిన్నప్పలనాయుడు అన్నారు రామభద్రపురం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకారం బ్యాంకు 36 లక్షలతో నిర్మించినగొదముగొ డును ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలు ఆర్.బికులద్వరడీఏపి యూరియా సహకార సంఘాలలో సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అంటే రైతుల కోసం స్వర్గ్ య మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవం పోసారని నేటి ఈ బ్యాంకులో కమర్షియల్ బ్యాంక్ కటే సహకార బ్యాంకులో రైతులకు ఎక్కువ రుణాలు ఇస్తున్నారని సకాలంలో కట్టిన రైతులకు వడ్డీ రైతు కల్పిస్తుందని ఆయన అన్నారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినిని చేసుకోవాలని కోరారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతన్న కోసం అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని సబ్సిడీపై ట్రాక్టర్లు వరి కోసిన మిషన్లో వరి నాటు మిషన్లు రైతులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు అనంతరం జనారీ క్ మండుల షాపును ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డిసిసి సీఈవో కే జనార్దన్ రావుసి జిమ్ సత్యనారాయణ రాజు బ్యాంకు మేనేజర్ చంద్రమోహన్ పీఏ అధ్యాక్లు కిర్ల చంద్ర శేఖర్ జడ్పిటిసి అప్పికొండ సరస్వతము జె ఎస్ కన్వీనచితల సింహాస లనాయుడు వైయస్సార్ యువజన అధ్యక్షులుపి ఏకనాథ్ పాలకమండ డైరెక్టర్ పూల వెంకట రమణ సన్యాసిరావు వైయస్సార్ నాయకులుపాలవల స శ్రీనివాసరావు చంద్రశేఖర్ కామేశ్వరరావు గొర్ల శ్రీనివాసరావు పెద్దింటి పై డిపి నాయుడు పెద్దింటి కృష్ణమూర్తి డోర్ పైడ్రాజు బ్యాంకు సిబ్బంది వాసు వెంకట్రావు పరమేశు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వద్దు

: డి.ఎం.ఓ

పార్వతీపురం రూరల్, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: విద్యార్థుల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వద్దని ప్రధానంగా రక్తహీనత బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని డి ఎం ఓ టీ జగన్ మోహన్ రావు అన్నారు. పట్టణంలోని బలగంలో గల గురుకుల పాఠశాలలో బుధవారం అయినా ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల హాజరు ప్రభుత్వపరంగా వారికి అందుతున్న పౌష్టికాహారం తదితర రికార్డులను పరిశీలించారు అనంతరం పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు అందజేశారు. రక్తహీనత లేకుండా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అలాగే గిరిజన ప్రాంతాల నుంచి చదువు కోసం వచ్చిన బాలబాలి మలేరియా, డెంగ్యూవంటి జ్వరాలపై అవగాహన తీసుకురావాలని సూచించారు.

డంపింగ్ యార్డ్ తక్షణమే తరలించాలి

పాలకొండ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్: పట్టణ పౌరుల నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 2020లో ఆనాటి మున్సిపాలిటీ అధికారి యంత్రాంగం తాత్కాలికంగా నెల రోజుల మాత్రమే అని, ప్రజలకు ఒప్పించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారు. అక్కడ ప్రజలకు హామీ ఇచ్చినప్పటికీ, నిరసన కార్యక్రమాలకి సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుం దని, నిరసన కార్యక్రమాలు వల్ల జరిగే పరిణామాలకి అధికార యంత్రాంగం పాలకవర్గమే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని, అన్నారు .తక్షణం మున్సిపాలిటీ అధికార యంత్రాంగం పాలకవర్గం జోక్యం చేసుకొని డంపింగ్ యార్డ్ తరలించాలని లేకుంటే పట్టణ పౌరులు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు.

ఉద్యోగులు న్యాయమైన

డిమాండ్లు పరిష్కారించాలి

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉద్యోగులు

పాలకొండ, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కారించాలని ఏపీ జేఏసీ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏపీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన కార్యక్రమన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దారు వరహాలుకు ఉద్యోగులు వినతి పత్రాన్ని అందజేశారు. జేఏసీ డివిజన్ గౌరవ అధ్యక్షులు లిల్లీ పుష్పనాధం మాట్లాడుతూ ఈ నెల 17వ జరగనున్న ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు వాసుదేవరావు, కార్యవర్గ సభ్యులు అనూస్, రెవెన్యూ అసోసియేషన్ నాయకులు సన్యాసిరావు తదితరులు హాజరయ్యారు.

సీఎం ఆర్థిక సహాయ నిధిని తనీష్‌కు అందించిన ప్రభుత్వ పెద్దలు

పాలకొండ, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: మండలం ఎం.సింగుపురం గ్రామానికి చెందిన రణస్థలం తనీష్‌కు సిఎం ఆర్థిక సహాయ నిధి రూ.100000 చెక్కును ఎమ్మెల్సీ విక్రాంత్, ఎమ్మెల్యేలు కళావతి, భాగ్యలక్ష్మీలు చేతులమీదుగా బుధవారం అందించారు. రణస్థలం తనీష్ అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా వైద్య ఖర్చుల నిమిత్తం ఆంధ్రప్రదేశ్ శాసనమండలి విఫ్ విక్రాంత్ సిఫార్సు చేయడంతో మంజూరుకావడం పట్ల తనీష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి రణస్థలం రమాదేవి గారు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శ్రీ రణస్థలం రాంబాబు గారు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు,ఎంపీటీసీ లు వివిధ హోదాల్లో డైరెక్టర్స్,వైస్సార్సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి విగ్రహాన్ని

ఆవిష్కరించిన నాయుడు విద్యాసంస్థలు

పాలకొండ, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ ఎ.వి.ఎల్. నాయుడు విద్యా సంస్థల ఆవరణలో బుధవారం వేదపండితులు మంత్రోచర్చణతో సరస్వతి దేవీ విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయుడు విద్యా సంస్థలు డైరెక్టర్ శివానంద్ మాట్లాడుతూ విద్యార్థులకు సరస్వతి స్వరూపం. స్ఫూర్తినివ్వ డానికి ఆరవణలో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్ట ర్ చొంగ శివానంద్, డిగ్రీ ప్రిన్సిపాల్ ఆదినారాయణ, అధ్యాపకులు పైల శ్యామల రావు, జడ్డు బాలరాజు, రాధాకృష్ణ, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఒకే మాటలు.. సభలు వేరు

లోకేష్ ప్రసంగంపై ఎమ్మెల్యే ఫైర్

పార్వతిపురం రూరల్, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యం, రాష్ట్ర పరిస్థితులపై తెదేపా జాతీయ నాయకు డు నారా లోకేష్ కి అవగాహన లేక ఒకే రకమైన మాటలు వేరువేరు సభల్లో ప్రసంగిస్తున్నారు తప్ప అందులో ఎటువంటి విషయం లేదని నియోజకవర్గ ఎమ్మెల్యే జోగారావు ఎద్దేవా చేశారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరగని అభివృద్ధి నేడు పార్వతిపురం నియోజకవర్గంలో వైసిపి పాలనలో జరిగిందని దమ్ము ధైర్యం ఉంటే ప్రజల్లోకి వస్తే జరిగిన అభివృద్ధిని ఆయనకే చూపిస్తామని సవాల్ విసిరారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే అవినీతి దొంగల పార్టీ అని తీవ్రంగా విమర్శించా రు. ఆ పార్టీ నాయకులు గతంలో చేసిన అవినీతి చట్ట తమ వద్ద ఉందని, అటువం టివారు ప్రజలకు అండగా ఉంటున్న తనపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని పరోక్షంగా విరుచుకుపడ్డారు. తనపై చేసిన అవినీతి ఆరోపణలను లోకేష్ కు దమ్ముంటే రుజువు చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఈ సందర్భంగా జోగారావు సవాల్ విసిరారు. నియోజకవర్గంలో పాటు మున్సిపాలిటీలో సంపూర్ణ అభివృద్ధి జరిగిందని ,ఇది చూసి ఓరవలేకనే తెదేపా జాతీయ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అయితే రానున్న ఎన్నికల్లో కూడా మరోసారి తీవ్ర ఓటమి చూడాల్సిన పరిస్థితి తెలుగుదేశం కి తప్పదని జ్యోతిషం చెప్పారు.

యాగంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

పార్వతిపురం రూరల్, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: స్థానిక కొత్త వలస రైల్వే గేటు వద్ద ఉన్నటువంటి దర్గా చెట్టు వద్ద వెలిసి ఉన్నటువంటి శ్రీ విద్యా సర్వ మంగళ దేవి పీఠం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ రాజశ్యామల దేవి యాగంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం రాజన్న దొర కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠంవ్యవస్థాపకులు మురుపాక కాళిదాసు శర్మ యాజి చేతుల మీదుగా డిప్యూటీ సీఎం దంపతులకుఅధికారి లాంచర్లలతో స్వాగతం పలికి పూర్ణకుంభంతో ఆహ్వానించారు. 64 రోజులు పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగే యాగంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని రాష్ట్ర సుభిక్షం కోసం పీఠంలో యాగం జరగడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా రాజన్న దొర అభిప్రాయపడ్డారు. అనంతరం దంపతులకు చేసి ఆశీర్వచనం అందించారు.

డంపింగ్ యార్డ్ వలన

అనేక ఆరోగ్య సమస్యలు

పాలకొండ, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: పాలకొండ నగరపంచాయితీ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డ్ 1వార్డు ,20 వ వార్డు దగ్గర వీధి వాసులు యువకులు పెద్ద ఎత్తున టెంట్లు వేసుకొని నిరసనకి దిగారు. డంపింగ్ యార్డ్ వద్ద వస్తున్న ట్రాక్టర్లను అడ్డుకొని నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు ఈ డంపింగ్ యార్డ్ వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి అని చెత్తను కాల్చడం వలన వచ్చిన పొగను పీల్చడం వల్ల పిల్లలు వృద్దులు తీవ్రమైన అనారోగ్యానికి గురవుతున్నారని ఈ యొక్క సమస్యని అధికారులు ముఖ్య నాయకులు పరిష్కరించాలని రెండు వార్డుల యొక్క ప్రజలు కోరారు. ఈ సమస్య తెలుసుకున్న కమిషనర్ సర్వేశ్వరరావు డంపింగ్ యార్డ్ వరకు చేరుకుని వారితో మాట్లాడారు ప్రజలు మాకు డంపింగ్ చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్తను ఇక్కడికి తరలించవద్దని వారు తెలిపారు చేసేదేం లేక కమిషనర్ వెనుతిరిగారు గురువారం ఒకటి రెండు 20 వార్డులు ప్రజలు కమిషనర్ కార్యదర్శి ర్యాలీగా వచ్చి డంపింగ్ యార్డ్ తరలించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించుకున్నారని వారు తెలిపారు.

ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన - కె.కె రాజు

అక్కయ్యపాలెం,ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ : విశాఖ ఉత్తర నియోజకవర్గం లో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా వచ్చి విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరి ష్కరిం చారు.మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

16వ తేదీన దేశవ్యాప్త గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మె జయప్రదం చేయండి

విశాఖపట్నం ఫిబ్రవరి 14 మేజర్న్యూస్: ఉదయం 11 గంటలకు అఖిలపక్ష ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో 16వ తేదీన దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె గ్రామీణ బంధు జయ ప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి నుండి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి పూర్ణ మా ర్కెట్, టౌన్ కొత్త రోడ్, దుర్గాలమ్మ గుడి , మీదుగా డాల్ఫిన్ జంక్షన్, అల్లిపురం , సరస్వతి పార్క్, మీదగా డాబా గార్డెన్, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదగా తిరిగి గాంధీ బొమ్మ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జే అచ్యుతరావు ప్రసంగిస్తూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా మరొక్కసారి పోరాటానికి కేంద్ర కార్మిక సంఘాలు , 500 రైతు సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంయుక్త రైతు కిసాన్ మోర్చా ఐక్యంగా సన్నిద్ధం అవుతున్నాయని పేర్కొన్నారు. 16వ తేదీన దేశవ్యాప్తంగా గ్రామీణ బంధు పాటించాలని, పారిశ్రామిక కార్మికులు ఉద్యోగులు సమ్మె చేయాలని పిలుపునిచ్చారు.

తద్వారా మోడీ విధానాలను తిప్పుకొట్టాలని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కారు చౌకగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడాన్ని సహించబోమని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని విధాల అన్యాయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ విధానాలను పోరాటాలు ఉద్య మాల ద్వారానే ఎదుర్కోవాలని తెలియజే శారు. విభజన చట్టంలో ఉన్న హామీలన్నీ అమలు చేయాల ని లేనిచో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షు లు ఎం మన్మధరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కే రహిమాన్, జిల్లా కార్యదర్శి పి. చంద్రశేఖర్, పడాలగో విందు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడాల గోవిందు పడాల రమణ, కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్, జిల్లా అధ్యక్షులు సిఐటియు శ్రీనివాసరావు గారు తదితరులు పాల్గొన్నారు

13 వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఆరిలోవ , ఫిబ్రవరి 14, మేజర్న్యూస్ : జీవీఎంసీ 13వవార్డులో పలు అభి వృద్ధి పనులకు విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎం.వి.వి సత్యనారాయణ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలకు అవసరమయ్యే మౌలిక వస తులు కల్పనే జగనన్న ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. లక్ష్మి నగర్, ఆపరేషన్ కాల నీ వద్ద వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ తో కలిసి జీవీఎంసీ నిధులతో కోటి 1.47 లక్షలు ఆపరేషన్ కాలనీ లో 98 లక్షలు రూపాయల వ్యయముతో గెడ్డల ఆధునీకరణ పనులు కొరకు శంకుస్థాపన కార్యక్రమం చేశారు . ఈ కార్యక్రమంలో కె ల్ల సత్యనారాయణ, జీవీఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, వార్డు వైసీపీ నాయకులు, మహిళలు జీవీఎంసీ సిబ్బంది పాల్గున్నారు.

దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి

విశాఖపట్నం ఫిబ్రవరి 14 మేజర్న్యూస్: మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. విశాఖపట్టణం జడ్పీ సమావేశ మందిరంలో బుధవారం సంజీవయ్య 103వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి జిల్లా పరిషత్ ఛైర్పర్శన్ జల్లిపల్లి సుభద్ర, జడ్పీ సీఈవో ఎం. పోలినాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సంజీవయ్య ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా ఇటు రాష్ట్రానికి, అటు దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను, విశేషాల గురించి వివరించారు. పేద కుటుంబంలో జన్మించిన సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా అతి చిన్న వయసులోనే అమూల్యమైన సేవలందించారన్నారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య, నిరాడంబరతకు మారుపేరుగా నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచి, అందరికీ ఆదర్శప్రాయులయ్యారని, ఆయన బాటలో

అందరూ పయనించి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని జడ్పీ ఛైర్పర్శన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు.జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామారావు, జడ్పీ సీఈవో, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు

నాటు సారా అమ్ముతున్న మహిళ అరెస్ట్

పరవాడ ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ మండలంలో గల ముత్యాలమ్మపాలెం శివారు దిబ్బపాలెం గ్రామానికి చెందిన తిత్తి నర్సమ్మ అను ఆమె వారి గ్రామంలో అమ్ముటకు నాటుసారాను ఆక్రమముగా తీసుకొని వెళ్తుండగా పరవాడ పోలీస్ స్టేషన్ ఎస్సై మల్లేశ్వర రావు ఆమెను అదుపులోనికి తీసుకొని ఆమె వద్ద నుండి 2400 రూపాయల విలువ గల 6 లీటర్ల నాటుసారాను స్వాదీనపర్చుకొని కేసు నమోదు చేసి , సదరు తిత్తి నర్సమ్మ ను రిమాండ్ కు పంపారు.

సెంచురీ క్లబ్‌పై కావాలనే దుష్ప్రచారం

విశాఖపట్నం,ఫిబ్రవరి 14: ఐబీపీ సెంచురీ క్లబ్‌పై కొంతమంది వ్యక్తులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని క్లబ్ ప్రతినిధి దిలీప్ అన్నారు. ఏళ్ల నుంచీ కొనసాగుతున్న ఈ క్లబ్‌లో అన్నీ నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. క్లబ్ నుంచి సస్పెండ్కెన ఓ వ్యక్తి చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదంటూ ఆ క్లబ్ సభ్యులు బుధవారం క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరణ ఇచ్చారు. ఈ క్లబ్‌లో 11మంది సభ్యులతో పాటు 1100మంది సభ్యత్వం కలిగి ఉన్న వారున్నారన్నారు. సైకిలాజికల్ సమస్యలతో బాధపడుతున్న వారే తమ క్లబ్‌పై ఆరోపణలు చేస్తున్నారని, త్వరలో వారికి చట్టపరంగా బుద్ధి చెబుతామన్నారు. అన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే క్లబ్‌ను నడిపిస్తున్నామని, అధికార యంత్రాంగం తరచూ ఇక్కడకు వచ్చి అన్నీ పరిశీలించి వెళ్తోందని, ఎవరో ఏదో చెప్పారని, అవేవీ నమ్మొద్దని స్పష్టం చేశారు.

సెంచురీ క్లబ్‌పై కావాలనే దుష్ప్రచారం

విశాఖపట్నం ఫిబ్రవరి 14 మేజర్న్యూస్: ఐబీపీ సెంచురీ క్లబ్‌పై కొంతమంది వ్యక్తులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని క్లబ్ ప్రతినిధి దిలీప్ అన్నారు. ఏళ్ల నుంచీ కొనసాగుతున్న ఈ క్లబ్‌లో అన్నీ నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. క్లబ్ నుంచి సస్పెండ్కెన ఓ వ్యక్తి చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదంటూ ఆ క్లబ్ సభ్యులు బుధవారం క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరణ ఇచ్చారు. ఈ క్లబ్‌లో 11మంది సభ్యులతో పాటు 1100మంది సభ్యత్వం కలిగి ఉన్న వారున్నారన్నారు. సైకిలాజికల్ సమస్యలతో బాధపడుతున్న వారే తమ క్లబ్‌పై ఆరోపణలు చేస్తున్నారని, త్వరలో వారికి చట్టపరంగా బుద్ధి చెబుతామన్నారు. అన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే క్లబ్‌ను నడిపిస్తున్నామని, అధికార యంత్రాంగం తరచూ ఇక్కడకు వచ్చి అన్నీ పరిశీలించి వెళ్తోందని, ఎవరో ఏదో చెప్పారని, అవేవీ నమ్మొద్దని స్పష్టం చేశారు.

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో పలు అంశాలపై సమీక్షించిన కెకె రాజు

అక్కయ్యపాలెం,ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ : విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో పలు అంశాలపై ఈ రోజు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కార్పొరేటలు,వార్డు అధ్యక్షులు,ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రహదారి విస్తరణ పనులు,కమ్యూనిటీ హాల్స్,కొండవాలుప్రాంతాల్లో రిటైనింగ్ వాల్స్, మెట్లు, డ్రైన్లు,ఓటర్ వెరిఫికేషన్, మరియు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు గురించి చర్చించారు.ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ మేయర్ మండల అధ్యక్షులు కటూమురి సతీష్, ఫ్లోర్ లీడర్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ రావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మండల అధ్యక్షులు అల్లు శంకర్ రావు, స్టాండింగ్ కమిటీ మెంబెర్ కంటిపాము కామేశ్వరి, చల్ల రజని ఈశ్వరావు, కార్పరేటర్లు సాడి పద్మారెడ్డి,ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, ఉషశ్రీ,వి. ప్రసాద్,రేయ్యి వెంకటరమణ, భర్కత్ ఆలీ, కె వి యన్ శశికళ, వార్డ్ అధ్యక్షులు పీలావెంకటలక్ష్మి, నీలిరవి,మరియు మండల అధ్యక్షులు జి వి రమణి, కృష్ణారావు మాస్టర్, ఇంచార్జ్ బులుసు జగదీష్, అమర్ రెడ్డి, వసంతల అప్పారావు, సీనియర్ నాయకులు కిరణ్ రాజు, రాయడు శ్రీను, రత్నాకర్, నూకరాజు,ఐ.రవికుమార్, సురేష్,రమేష్, బోడేటి కిరణ్,పి.సునీత, హరిపట్నాయక్, జక్కంపూడి సత్యనారాయణ,గురువోజీ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదండు..రాజకీయ అరంగేట్రం

16న తెలుగుదండు పొలికేక - "ఉపవాస దీక్ష"

విశాఖపట్నం ఫిబ్రవరి 14 మేజర్న్యూస్:గత పదేళ్లుగా..పరవస్తు పద్యపీఠం తెలుగుదండు ఆధ్వర్యంలో తెలుగుభాష రక్షణ కోసం ఉద్యమాలు నిర్వహిస్తూ,పాలకులతో పోరాడుతున్న 'తెలుగుదండు' విసిగివేసారి, ఈసారి ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొనుటకు ఏర్పాట్లుచేసుకొం టోంది. ఈ సంకల్పంలో భాగంగా.. బుధవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశంనిర్వహించి..పలువురు కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, మాతృభాషాభిమానులు, పెద్దల చేతుల మీదుగా"తెలుగుదండు పొలికేక" గోడ పత్రికను ఆవిష్కరించింది.ఈనెల 16వ తేదీ, శుక్రవారం ఉదయం 10గం.లకు.. జివిఎంసి గాంధీ పార్కులో, 24గం.ల ఉపవాస దీక్షతో ప్రజాఉద్యమాన్ని ప్రారంభి స్తున్నామని, నాటినుంచి.. 60 రోజులపాటు, ఎన్నికలు ముగిసేంతవరకు.. ఒంటిపూట భోజనంతో,కాళ్ళకు చెప్పులు లేకుండా నగరమంతా పర్యటించి.. మాతృభాషాభిమానులు, యువత భాగస్వామ్యంతో, విశాఖపార్లమెంటరీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి, మాతృభాషనురక్షించుకొంటామని..తెలుగుదండు వ్యవస్థాపక అధ్యక్షుడు, పరవస్తు ఫణిశయనసూరి తెలియజేశాడు.సూరి మాట్లాడుతూ.. గత పదేళ్లుగా మాతృభాష రక్షణ కోసం ఉద్యమాలు చేస్తూ, ప్రభుత్వాలతో పోరాడుతూ.. కాళ్ళరిగేలాతిరిగామనీ కానీ మన పాలకుల మూర?పు చర్యలతో మాతృభాషాభిమానుల విన్నపాలు "అడవిలో అయ్యా అన్నట్లు"గామిగిలిపోయా యని ఆవేదన వ్యక్తం చేశాడు.పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేసి, ప్రజల మద్దతుతో విజయం సాధించి, పార్లమెంటులోనే పంచాయతీపెట్టి..ప్రాణత్యాగం చేసైనా.. "మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తాం, విశాఖ ఉక్కును నిలబెడతాం, మాతృభాషనుకాపాడుకొంటామన్నారు. ఈ ప్రజా ఉద్యమంలో ప్రజల సంపూర్ణ మద్దతుతో గెలిచి.. ఈ మూడు కార్యాలు సాధించి, ఆంధ్రజాతికి బహుమతిగా అందజేస్తామన్నారు. మాట నిలబెట్టుకోలేని పక్షంలో.. జాతికి క్షమాపణ చెప్పి, పదవికి రాజీనామాచేసి, "చెప్పు"మెడలో కట్టుకు తిరుగుతానని ప్రతిజ్ఞ చేశారు."తెలుగుదండు పొలికేక" పాదయాత్రలో.. తమ హామీలను "ప్రమాణ పత్రం"లో ముద్రించి, ఆయా రంగాల పెద్దలకుఅందజేసి, వారి మద్దతు అర్థిస్తామని తెలియజేశారు. ఈ ప్రజా ఉద్యమంలో విశాఖ నగరవాసులందరూ పాల్గొని..ఆశీస్సులు అందజేయమని వేడుకొన్నారు.పాత్రికీయ సమావేశంలో.. ఉద్యమ పెద్దలు.. రాజమన్నార్, గంగరాజు, భానుకుమార్, గిరిబాబు, సాహితీవేత్తలు..డి.వి. సూర్యారావు, శేఖరమంత్రి ప్రభాకర్, శంకర్ నీలు, కామేశ్వర శర్మ, చిన సూర్యనారాయణ, నాగుల శ్రీనివాస్,కళాకారులు.. దండు నాగేశ్వరరావు, జగత్ రావు, బాదంగీర్ సాయి, నాంచారయ్య, శివజ్యోతి, హేమా, తెలుగుదండుసారథులు.. శ్రీధర్, తన్మయి చంద్రశేఖర్, అరుణకుమార్, నండూరి ప్రభాకర్, ఎన్.ఎన్.ఆర్, పైలా గీతిక, గౌరీశంకర్,భాషాభిమానులు, సంఘ సేవకులు.. ప్రభాశర్మ, మదరిండియా మాధవి తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి క్లస్టర్లో పారిశ్రామిక అభివృద్ధి

-జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి ఫిబ్రవరి 14,మేజర్ న్యూస్ :నక్కపల్లి క్లస్టర్ స్టార్–అప్ ప్రాంతంలో భారీ మౌలిక వసతులు, యుటిలిటీస్ కల్పనతో పారిశ్రామిక భారీ అభివృద్ధికి అవకాశాలు వస్తాయని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాల్గొనే వర్చువల్ ప్రారంభోత్సవాల కార్యక్రమంలో అనకాపల్లి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నక్కపల్లి క్లస్టర్ లో రూ 331 కోట్ల 80 లక్షల తో 1120 ఎకరాలలో స్టాప్ టాప్ ఏరియాను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. దీనిని బి వి ఎస్ ఆర్ గారిసన్ (జేవి) హైదరాబాద్ కంపెనీ ద్వారా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్లస్టర్లో ఈమెల రోడ్లు 44 కిమీల పెద్ద కాలువలు బ్రిడ్జిలు ,విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరవాడలో రూ 250 కోట్లతో ఏర్పాటు చేస్తున్న విసువియస్ రిఫ్రాక్టరీ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.21.8 ఎకరాలలో ఉండే పరిశ్రమ ద్వారా 500 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. అంతకుముందు తాడేపల్లి నుండి పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు. నక్కపల్లి ప్రాంతం అటు విశాఖపట్నం కి కాకినాడకు మధ్యలో ఉన్నదని విశాఖ గంగవరం కాకినాడ పోర్టులతో పాటు జాతీయ రహదారి చెంతనే ఉండడం వలన సరే వేగంగా అభివృద్ధికి ఆస్కారం ఉన్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి జి ఎం శ్రీధర్, ఏపీఐఐసీ జెడ్ ఎం త్రినాథ్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ జడ్పిటిసి కాసులమ్మ ఎంపిపి రత్నం సర్పంచ్ రోహిణి ఎంపీటీసీ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలే నా అజెండా

తొమ్మిదిమందికి రూ.45వేలు సాయం చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి

వారి ఆశీస్సులే జగనన్నకు దీవెనలు

బాధితుల గుర్తింపులో దక్షణ వైసీపీ నేతలు తీరు బేష్ ...

శాసన సభ్యుడు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

విశాఖపట్నం ఫిబ్రవరి 14 మేజర్న్యూస్: ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సాయం కోరుతున్న ప్రతి ఒక్కరికి ఆదుకుంటున్న ఏకైక ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ ప్రజలు, నేతల నుండి ప్రశంసలు పొందుతున్నారు. ప్రజాసేవలో భాగంగా బుధవారం దక్షిణ నియోజకవర్గం లో 34 వార్డుకు చెందిన ముగ్గురికి, 37వ వార్డులో ఒకరికీ, 39 వ వార్డులో ముగ్గురు, 31, 34 వార్డులకు సంబంధించి మొత్తం పదిమంది బాధిత కుటుంబాలు ఇంటికి వెళ్లి పరామర్శించారు. నేరుగా ఒక్కొక్కరికి రూ. 5000 చొప్పున అందజేసి కష్టంలో తాను ఉన్నానంటూ వారికి భరోసా కల్పించారు. 34వ వార్డ్ భూపేష్ నగర్ ఎస్.సి మాదిగ కులం కి చెందిన ఈతలపాక గంగమ్మ (60), కొబ్బరితోట వాడబలిజ కులం కి చెందిన వాసుపల్లి నూకాలమ్మ(72) కంసాల వీధి కొప్పుల వెలమ కులం కి చెందిన అల్లు ముత్యాలమ్మ (51), 31వ వార్డ్ కృష్ణాగార్డెన్స్ శెట్టిబలిజ కులంకి చెందిన జెరిపోతుల అమ్మాజీ(59), 37వ వార్డ్ రామాలయం వీధి కలింగవైశ్యస్ కులానికి చెందిన గుడ్ల వెంకటేష్ (33), పెద్దకర్మ నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. 38వ వార్డ్ సోల్జర్ పేట వాడబలిజ కులం కి చెందిన దూడ బంగారి(65), 39వ వార్డ్ తొంసన్ స్ట్రీట్ వాడబలిజ కులం కి చెందిన పుక్కళ్ల ప్రసాద్(36) పేదకర్మ నిమిత్తం వారి కుటుంబానికి ఆర్థిక

సహాయం అందించారు. 39వ వార్డ్ అంబుసారంగి స్ట్రీట్ జాలరి కులంకి చెందిన వాడమోదుల పైడి రత్నం (50), చిలకపేట వాడబలిజ కులంకి చెందిన వాసుపల్లి ధన్యమ్మ(45) పెద్దకర్మ నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల నిండు మనసుతో దీవిస్తున్న ఆశీర్వచనాలే తన గెలుపునకు దీవెనలని అన్నారు. ఆప్యాయంగా పలకరించే దక్షిణ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని, సాయం అందించడానికి సహకరిస్తున్న దక్షిణ వైసిపి శ్రేణులు అందరికీ ఎమ్మెల్యే వాసుపల్లి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు, మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ %డ% జిల్లా సీనియర్ నాయకులు, ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు పాల్గొన్నారు

నేడు రేపు ఉమ్మడి విశాఖ జిల్లా జర్నలిస్టులకు ఫార్మాసిటీలో క్రికెట్ పోటీలు

పరవాడ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:పరవాడ జర్నలిస్టు స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామ్ కి ఫౌండేషన్ సౌజన్యంతో విశాఖ ఫార్మాసిటీ క్రీడామైదానంలో ఈనెల 15 ,16 తేదీల్లో అనకాపల్లి, విశాఖ జిల్లాలకు చెందిన జర్నలిస్టులకు ఆహ్వానపు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్ల రామ్ కి ఫౌండేషన్ డిప్యూటీ హెడ్. శ్రీకాంత్ బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 7 క్రికెట్ బృందాలు ఈ పోటీల్లో పాల్గొంటున్నయని తెలిపారు. విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పిపి లాల్ కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిస్తారని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ ,తృతీయ, బహుమతులతో పాటు ప్రతి మ్యాచ్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు వ్యక్తిగత బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకి సంబంధించి బుధవారం సాయంత్రం రాంకీ కమర్షియల్ హబ్ ఆవరణలో రాంకీ డీజీఎం గిరిధర్ భక్షి సమక్షంలో క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే టీములకు సంబంధించి డ్రా తీయడం జరిగింది. అనంతరం రాంకీ ఫార్మసిటీ స్పాన్సెరింగ్ జట్టు పిజెఎస్ డబ్ల్యుఎ సభ్యులకు ఏకరూప దుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ ప్రతినిధులు రాజేశ్వరి, శ్రీనివాసరెడ్డి, పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర టీములకు సంబంధించిన కెప్టెన్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీ స్కూల్‌లో ఘనంగా తల్లిదండ్రుల పాద పూజ

విశాఖపట్నం ఫిబ్రవరి 14 మేజర్న్యూస్: అక్కయ్యపాలెంలోని ఎన్‌టీ స్కూల్‌లో బుధవారం నిర్వహించిన 'తల్లిదండ్రుల పాద పూజ' కార్యక్రమం విద్యార్థుల్లో ఆసక్తిని రేపింది. వసంత పంచమిని పురస్కరించుకుని స్కూల్ కరస్పాండెంట్ బీవీ సాగర్ ఆధ్వర్యంలో తొలుత సరస్వతిమాతకు పూజలు చేయించారు. ఆ తర్వాత విద్యార్థుల తల్లిదండ్రుల్ని రప్పించి పిల్లలతో అమ్మా నాన్నల పాదాలు కడిగించారు. స్వీట్లు తినిపించారు. అక్షింతలిచ్చి ఆశీర్వదించమని అడిగారు. కాళ్లకు నమస్కరించారు. తల్లిదండ్రులు చెప్పినట్టుగా నడుచుకుంటామని ఒట్టు వేయించారు. అనంతరం 'ఐ లవ్ మై పేరెంట్స్' అనేలా సెల్ఫీ బూత్‌లో సెల్ఫీలు తీయించారు. సాగర్ తల్లి భద్రావతి, సతీమణి స్రవంతి చేతుల మీదుగా పిల్లలకు మిఠాయిలు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుంది. తల్లిదండ్రుల్ని ఎందుకు పూజించాలో ఉపాధ్యాయులు పురాణ ఇతిహాసాల చిత్రాలతో పిల్లలకు వివరించారు.

శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించిన పీలా గోవింద

అనకాపల్లి, ఫిబ్రవరి 14, మేజర్న్యూస్: మండలంలోని రాజుపాలెం శ్రీ సూర్యనారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సంధర్భంగా మాజీ శాసనసభ్యులు, నియోజ కవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సంధర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి డి. సంజీవయ్య చిరస్మరణీయులు

-జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ ఆంధ్ర ప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఘనంగా నివాళులర్పించారు. సంజీవయ్య జయంతి సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ సంఘీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంజీవయ్య దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. కర్నూలు జిల్లాలో ఫిబ్రవరి 14, 1921లో జన్మించిన సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా తన 39 సంవత్సరాల అతి చిన్న వయసులోనే సేవలందించారని చెప్పారు. ఆయన ఎఐసిసి అధ్యక్షులుగా రెండుసార్లు పనిచేయడమే కాకుండా, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా కూడా విశిష్ట సేవలను అందించారన్నారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య, నిరాడంబరతకు మారుపేరుగా నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచి, అందరికీ ఆదర్శప్రాయులయ్యారని తెలిపారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిడి

దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి

విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 14 ః(మేజర్ న్యూస్) మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకు ఘనంగా నివాళులర్పించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం సంజీవయ్య జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్డి అనిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంజీవయ్య దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను విద్యార్థులు చదివి వినిపించారు. కర్నూలు జిల్లాలో ఫిబ్రవరి 14, 1921లో జన్మించిన సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా తన 39 సంవత్సరాల అతి చిన్న వయసులోనే సేవలందించారని పేర్కొన్నారు. ఆయన ఎఐసిసి అధ్యక్షులుగా రెండుసార్లు పనిచేయడమే కాకుండా, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా కూడా విశిష్ట సేవలను అందించారని చెప్పారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య, నిరాడంబరతకు మారుపేరుగా నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచి, అందరికీ ఆదర్శప్రాయులయ్యారని పేర్కొన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశాఖ డిప్యూటీ డైరెక్టర్ రామానందం, డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, మెప్మా పిడి సుధాకరరావు, పశు సంవర్ధకశాఖ జెడి డాక్టర్ విశ్వేశ్వరరావు, ఎపిఎంఐపి పిడి లక్ష్మీనారాయణ, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమశాఖతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

'మైనారిటీ సంక్షేమ అధికారిగా బాధ్యతలు చేపట్టిన శామ్యూల్ జాన్‌రిబౌ

విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 14,మేజర్న్యూస్:జిల్లా మైనారిటీ సంక్షేమ అధికా రిగా రుద్రపాటి శామ్యూల్ జాన్ బుధవారం తమ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. పార్వతీపురం - మన్యం, శ్రీకాకుళం జిల్లాలకు కూడా ఆయన మైనారిటీ సంక్షేమ అధికారిగా వ్యవహరిస్తారు. మన్యం జిల్లాలో స్టేట్ ఆడిట్ విభాగంలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ గా ఇటీవలి కాలం వరకు పనిచేసిన శామ్యూల్ జాన్ చేసుకున్న అభ్యర్థన మేరకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా నియమిస్తూ ఆ శాఖ కార్యదర్శి ఏ.ఎం.డి. ఇంతియాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. మైనారిటీ సంక్షేమ అధికారిగా బాధ్యతలు చేపట్టిన శామ్యూల్ జాన్ ను ఆ శాఖ సిబ్బంది, పలువురు మైనారిటీ ప్రముఖులు అభినందించారు

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు"చేయూత"

ఎంపిడివో సూర్యనారాయణ

18నఉల్లి భద్రలో ప్రారంభించనున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

గరుగుబిల్లి, ఫిబ్రవరి14, మేజర్ న్యూస్: నాలుగవ విడత అర్హులైన మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న వై ఎస్ ఆర్ చేయూత కార్యక్రమాన్ని మండలంలో ఈనెల 18న ప్రారంభించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని వైయస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో గ్రామపంచా యతీల్లో వైయ స్సార్ క్రాంతి పదం ఆధ్వర్యంలో పనిచేస్తున్న వివోఏలతో సమా వేశం నిర్వహించారు.ఈ సమా వేశంలో పాల్గొన్న ఎంపీడీవో సూర్యనారాయణ మాట్లా డారు. ప్రభుత్వం 45 సంవత్స రాల నుండి 60 సంవత్సరాల లోపు అర్హులైన మహిళలకు నాలుగవ విడత అందజేస్తున్న వైయస్సార్ చేయూత పథక మును ఉల్లిభద్ర గ్రామంలో ఈనెల 18వతేదీన ప్రారంభించ డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా పాల్గొననున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం నియో జకవర్గం శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి ప్రారం భించనున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల వైయస్సార్ క్రాంతి పదం ఏపి ఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, సీసీలు చందాన తిరుపతిరా వు,చింతాడ ప్రసాద్, కింజ%శీ%గి కృష్ణ,వి లక్ష్మణరావు, కార్యాల య సిబ్బంది కొప్పర రమేష్, ఉడమల శాంతి, వివోఏలు వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి,ఇజ్జరోతు గౌరీ, బొబ్బిలి జ్యోతి, అల్లు ఉషారాణి,పిల్లి విజయ, కైంకర్యం కిరణ్ మై తదితరులు పాల్గొన్నారు

మరుపెంటలో శరవేగంగా కాలువల నిర్మాణం

గరుగుబిల్లి, ఫిబ్రవరి14, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మరుపెంట గ్రామంలోని బీసీ కాలనీలో పక్కా కాలువల నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ మేరకు పక్క కాలం నిర్మాణం సంబంధించి ఉపాధి హామీ పథకం నిధులతో పాటు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయముకు మంజూరు అయిన 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేశారు మరుపెంట గ్రామంలోని పక్కా కాలువల నిర్మాణంకు సంబం ధించి నిధులు మంజూరుకు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు తగు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం పక్కా కాలువల నిర్మాణ%శీ% పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగు తున్నాయి. కాలువల నిర్మాణం పనులను ఎంపీపీ రామారావుతో పాటు కురుపాం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరావులు పరిశీ లించారు.కాలువల నిర్మాణ%శీ% పనులు పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీ శంకర్రావు, ఇంజనీరింగ్ అసి స్టెంట్ నెల్లి ఈశ్వరరావులకు సూచి%శీ%చారు

ఉద్యోగులూ ప్రభుత్వంలో భాగస్వాములే

జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 14 ః(మేజర్ న్యూస్): ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగస్వాములేనని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. వారి సమస్యల పరిష్కారం పట్ల ఎల్లప్పుడూ సానుకూలంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలో జిల్లా పరిషత్ నిధులు సుమారు రూ.9 లక్షలతో ఆధునికరించిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ భవనాన్ని ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఇన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడానికి, ఉద్యోగుల సంపూర్ణ సహకారమే కారణమని అన్నారు. ఉద్యోగుల సహకారం లేనిదే ఏ కార్యక్రమం కూడా ముందుకు వెళ్లదని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరిచేందుకు సిద్ధంగా ఉన్నామని, వారి కష్టసుఖాల పట్ల వెన్నంటి నిలుస్తున్నామని చెప్పారు. మినిస్టీరియల్ భవనాన్ని అన్నివసతులతో అందంగా తీర్చిదిద్దారని అభినందించారు. భవన నిర్వహణలో ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా

పరిషత్ సిఈఓ కె.రాజకుమార్, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు చింతాడ మురళి, కార్యదర్శి వంగపండు రాంబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ కెబి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు

వివోఏల ఆధ్వర్యంలో జలజీవన్ మిషన్ పనులు

అర్ డబ్ల్యూ ఎస్ డిఈనాగేశ్వరరావువెల్లడి

ఎంపీడీవోకార్యాలయంలో అధికారులతోసమావేశం

త్వరితగతినపూర్తిచేయాలన్న ఉద్దేశంతోనిర్ణయంతీసుకున్న ప్రభుత్వం

గరుగుబిల్లి, ఫిబ్రవరి14,మేజర్ న్యూస్:గ్రామపంచాయతీల్లో చేపట్టనున్న జలజీవన్ మిషన్ పనులతో పాటు,పలు అభివృ ద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్న ఉద్దేశంతో ప్రభు త్వం మంజూరు చేస్తున్న పలు అభివృద్ధి పనులు చేపట్టే బాధ్యతను వైయస్సార్ క్రాంతి పదం ఆధ్వర్యంలో పనిచేస్తున్న వివోఏల ఆధ్వర్యంలో చేపట్ట డం జరుగుతుందని కురుపాం గ్రామీణ నీటిపారుదల శాఖ (అర్ డ బ్ల్యూఎస్) డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిలారి నాగేశ్వరరావు అన్నారు. మండ ల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో బుధవారం గ్రామపం చాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వివోఏలకు జలజీవన్ మిషన్ పనులకు సంబంధించి సమావేశము నిర్వహించారు. ఈ సంద ర్భంగా డిఈ నాగేశ్వ రరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ప్రజలకు పూర్తి స్థాయిలో త్రాగునీరు సరఫరా చేసేందుకు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుం దన్నారు.ఈ పనులను మహిళా సంఘాల ద్వారా చేయించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇందుకు అనుగు ణంగా మార్గదర్శ కాలను విడుదల చేయడం జరిగింద న్నారు .ప్రభుత్వం జలజీవన్ మిషన్ పనులు మహిళా సంఘాలకు అప్పగిం చాలని ప్రభుత్వం నిర్ణ యానికి వచ్చిన నేపథ్యంలో గ్రామపం చాయ తీల వారిగా తక్షణమే ఈ పనులు ప్రారంభించాలని వివోఏలకు సూచించడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో ప్రతి గ్రామ పంచాయతీ నుంచి తొమ్మిది మంది మహిళా సంఘాల సభ్యులు తోపాటు మండల ఆర్డబ్ల్యూఎస్ జేఈ గ్రామ

పంచాయతీ కార్య దర్శి లు కమిటీగా ఉంటారని పేర్కొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్య నారాయణ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో చేపట్టను న్న అభివృద్ధి పనులు ఈకమిటీ ఆధ్వర్యం లో జరుగుతాయ న్నారు. మండల ఆర్డబ్ల్యూఎస్ జేఈ గోపి గౌరీశంకర్రావు మాట్లాడుతూ మండలానికి సంబంధించి 21 గ్రామపంచా యతీల్లో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొలాయిలు ఏర్పాటు చేయనున్న నేపథ్యం లో మండ ల వైయస్సార్ క్రాంతి పదం అధికారులు ఇప్పటికే తీర్మానాలను సిద్ధం చేశార న్నారు. తక్షణమే ఈ పనులు ప్రారంభించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు చింతల వెంకట కురిమినా యుడు,తిరుపతి భాస్కర రావు, అల్లు రమేష్, దత్తి సురేష్ కుమార్, బలగ వెంకట సాయి కృష్ణ, వివో ఏలు వావి లిపల్లి స్వాతి, ఇజ్జరోతు గౌరీ, గొట్టాపు జ్యోతి తదిత రులు పాల్గొన్నారు.

16న గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి

గరుగుబిల్లి, ఫిబ్రవరి14, మేజర్ న్యూస్: ఈనెల16న జరగను న్న గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలో బుధ వారం ఉపాధి హామీ పథకం వేతన దారులతో గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈస%శీ%ర్భము గా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన హామీల ఈరోజుకు కూడా అమలు చేయకపోవడా న్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈనెల 16వ తేదీన జరుగు గ్రామీణ బంద్ ను పట్టణాల్లో జరుగు శ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పార్వతిపురం మన్యం జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగిందన్నారు.కరోనా సంద ర్భంగా 750 మంది చనిపోగా వారి కుటుంబాలకు పరిహారం ఇస్తామన్నారు నేటికి ఇవ్వలేద న్నారు. రైతుల పండించిన పంటలన్నింటికీ మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. గత హామీలను అమలు చేయాలని కోరుతూ ఇప్పటికే ఢిల్లీకి పంజాబ్, హర్యానా చుట్టుపక్క తల రాష్ట్రాల రైతులు పెద్ద ఎత్తున చేరుకుంటున్న విషయం మింగుడు పడలేక నరేంద్ర మోడీ నిరసనకారులను ఎక్కడకక్కడ అడ్డుకోవడానికి పెద్ద పెద్ద భారీ గేట్లను, సిమెం టు దిమ్మలతో మరియు భారీ యంత్రాలను దారికి అడ్డంగా పెట్టి అడ్డుకోవడ%శీ% జరిగింద న్నారు. ఇప్పటికైనా తక్షణమే ఆనాడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రేపు జరిగే గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని అప్పల నాయుడు పిలుపునిచ్చారు.

ఓటర్ల సవరణ కోసం ఈ వారంలో 5051 దరఖాస్తులు

జేసీ కార్తీక్

విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 14::(మేజర్ న్యూస్): ఎన్నికల ప్రకటన వెలువడే వరకూ ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులకు అవకాశం ఉందని సంయుక్త కలెక్టర్ కె.కార్తీక్ తెలిపోయారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తన ఛాంబర్‌లో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, మార్పులు, చేర్పులు, తొలగింపుల పట్ల ఆయా పార్టీల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. గత బుధవారం నుండి ఈ బుధవారం వరకు సవరణ కోసం జిల్లా వ్యాప్తంగా 5051 ధరఖాస్తులు వచ్చాయని, వాటిని త్వరగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే తమకు అందిన ఫిర్యాదులపైనా చర్యలు తీసుకొని, వాటి వివరాలను తెలియజేస్తామని అన్నారు. ఈ వి ఎం ల పై అవగాహన కలగడానికి, అపోహలు తొలగించడానికి అన్ని పార్టీల ప్రతినిధులకు ఈ వి ఎం బ్రోచర్లను అందజేశారు. ఈ సమావేశంలో డి ఆర్

ఓ అనిత, గజపతినగరం నియోజకవర్గాల ఇఆర్ఓ ప్రమీల గాంధీ, ఎన్నికల సూపర్నెంట్ ప్రభాకర్, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, దయానంద్, రమేష్, డిటిలు, సిబ్బంది పాల్గొన్నారు.

16 వాలంటీర్లకు వందనం కార్యక్రమం

సత్కారంతో పాటు పనితీరు ఆధారంగా అవార్డులు

సేవారత్నకు ఐదుగురు వాలంటీర్లు ఎంపిక

వరుసగా నాలుగో ఏడాది వాలంటీర్లకు వందనం

గరుగుబిల్లి, ఫిబ్రవరి14, మేజర్ న్యూస్: ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా, ప్రభుత్వ అమ లు చేస్తున్న సంక్షేమ కార్యక్రమా లకు సంబంధించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందజే యడంలో కీలకముగా పని చేస్తున్న వాలంటీర్లకు ప్రభుత్వం వరుసగా నాలుగో ఏడాది సత్కరిస్తోంది. వాలంటీర్లకు వందనం పేరిట వరుసగా నాలుగో ఏడాది సంక్షేమ పథ కాలు,ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వాలంటీర్లకు సేవ రత్న, సేవావజ్ర, అవార్డులతోపాటు సేవా మిత్ర అవార్డులతో సత్కరించనున్నారు. ఈ నేపథ్యంలో మండలానికి సంబంధించి ఐదు సచివాల పరిధిలో ఐదుగురు వాలంటీ ర్లకు సేవారత్న అవార్డులను అందజేయనున్నారు. సేవా రత్న అవార్డులకు గొట్టివలస సచివాలయం పరిధిలో ఓడ భారతి, రావుపల్లి సచివాల యం నుంచి షేక్ రహీన, ఉల్లిభద్ర సచివాలయం నుంచి పెనుగంటి ఉష, సంతోషపురం సచివాలయం నుంచి పాటూరు మోహనరావు, పెదగుడబ సచివాలయం నుంచి వాన యశోదలు, ఎంపికయ్యారని ఎంపీడీవో పైల సూర్యనారా యణ తెలిపారు. మండల పరిధిలో ఈనెల 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకు గ్రామ సచివాలయాల పరిధిలో సేవా రత్నకు ఎంపికైన వారికి సేవా మిత్రులు ఎంపికైన వాలంటీర్లకు సత్కరించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూర్యనారాయణ వెల్లడిం చారు. ఈనెల 16వ

తదన గొట్టివలస కొత్తూరు సచివాలయాల పరిధిలో వాలంటర్లకు వందనం కార్యక్రమం జరుగుతుంద న్నారు.17న ఉల్లిభద్ర, ఉద్ద వోలు సచివాలయాల పరిదిలో కార్యక్రమం జరుగుతుంద న్నారు.19న గరుగుబిల్లి, రావుపల్లి,పెద్దూరు సచివాల యాల పరిధిలో , 20న తోటపల్లి, సంతోషపురం, సచివాలయాల పరిధిలో,21న రావివలస, నాగూరుసచి వాలయాల పరిదిలో,22 న చినగుడబ,రాయిందొరవలస సచివాలయాల పరిధిలో కార్యక్రమమును నిర్వహించ నున్నామని పేర్కొన్నారు. మరో 247 మందికి సేవామిత్ర అవా ర్డులతో సత్కరించనున్నామ న్నారు

శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి నూతన ఆలయ శిఖర విగ్రహ ప్రతిష్ట

ముఖ్య అతిదిగా ప్రదీప్ నాయుడు , సిరి సహస్ర

భోగాపురం ఫిబ్రవరి14(మేజర్ న్యూస్):భోగాపుర మండలం , పోలిపల్లి గ్రామం లో బుధవారంనాడు నూతనముగా నిర్మిస్తున్న ఆలయ శిఖర మరియు విగ్రహ ప్రతిష్ట మహోత్సవములో ప్రదీప్ నాయుడు , సిరి సహస్ర (సిరమ్మ) ముఖ్య అతిథిలుగా పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు , పసుపు కుంకుమలు బుధవారం సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి సాదర స్వాగతం పలికి , వారి పేరు మీద ప్రత్యేక పూజలు చేసారు . తదనంతరం అక్కడ జరుగు అమ్మవారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదంను స్వీకరించారు .

నారా లోకేశ్ ని కలిసిన గురాన అయ్యలు

విజయనగరంకలెక్టరేట్ ఫిబ్రవరి14(మేజర్ న్యూస్):తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న శంఖారావం కార్యక్రమానికి విచ్చేసిన తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ని జనసేన నేత గురాన అయ్యలు పార్వతీపురంలో మర్యాదపూర్వకంగా కలిశారు.శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

- కస్తూర్బా లో అలరించిన వేడుకలు

దేవరాపల్లి, ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ఫేర్వెల్ పార్టీలో విద్యార్థులు ఉత్సాహంగా గడిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న వేళ ఆ విద్యార్థులకు వీడ్కోలు పలికేందుకు గాను ఆ విద్యాలయం ఎస్ఓ సిహెచ్. భువన మాధురి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారి బి. పడాల దాసు, ఎంఈఓ-2 వి. ఉషారాణి మాట్లాడుతూ.. విద్యార్థులకు పరీక్ష విధానం, చదువు పట్ల శ్రద్ధ గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలతో ఈ కార్యక్రమంలో సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

కాశీపురంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

దేవరాపల్లి,ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :మండలంలోని కాశీపురం గ్రామంలో సీతారాముల ఆలయంలో లక్ష్మీ గణపతి, సీత రామ లక్ష్మణ ఆంజనేయ స్వామి, విగ్రహ ప్రతిష్ఠ బుధవారం శాస్త్రోక్తంగా వేద పండితులు కాశీవజ్జల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా వేదమంత్రాల నడుమ ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించి, యాగశాలలో యజ్ఞాల వేదమంత్రాలతో ఈ ఆలయ సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం లోకకళ్యాణార్థమై సీతారాముల కల్యాణ వైభోగం నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలతో పాటు వివిధ పట్టణాలు వాసులు కూడా ఈ సీతారాముల దర్శనానికి భక్తజనం తరలివచ్చి ఈ కళ్యాణాన్ని కనులారా తిలకించారు. మధ్యాహ్నం ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సీతారాములను దర్శించుకున్న వారిలో మాడుగుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, కె.కోటపాడు జడ్పిటిసి ఈర్లె అనురాధ, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు బూరె బాబురావు, గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, ఎంపీటీసీ వంటాకు పైడితల్లమ్మ, శ్రీనివాసరావు, ప్రముఖ న్యూరాలజిస్ట్ వైద్య నిపుణులు డాక్టర్ బొడ్డు దేముడుబాబు, ఈ ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. అదే రోజు రాత్రి పలు సంస్కృతిక కార్యక్రమాలు తో భక్తజనం సందడిగా గడిపారు.

గాయత్రి విద్య మందిర్ పాఠశాల లొ సామూహిక అక్షరబ్యాసం

కొత్తవలస పట్టణములోని సబ్బవరం రహదారిలో ఉన్న గాయత్రి విద్యా మందిర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు వసంత పంచమి పర్వదినాన పురస్కరించుకుని వేద పండితులు అన్నాజీ రావు . పురోహితులు శ్రీనివాసరావు సమక్షంలో వేదమంత్రోత్సవాలు నడుమ బుధవారం ఉదయం పాఠశాల ఆవరణంలో పిల్లలకి అక్షరాలను దిద్దించి అక్షరాభ్యాసాన్ని బోధించారు ఈ సామూహిక అక్షరాభ్యాసంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన తల్లిదండ్రులు వెంట తీసుకు వచ్చిన పిల్లలతో పాఠశాల ఆవరణమంతా సందడి వాతావరణం ఏర్పడింది ఈ సందర్భంగా కరస్పాండెంట్ కేకే ఎం రమేష్. ప్రిన్సిపల్ పూర్ణ మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా మా పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించామని దీనికి సహాయ సహకారాలు అందించిన పిల్లల తల్లిదండ్రులనువారు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

బిజెపి అధికారంతోనే గిరిజన ప్రాంత అభివృద్ధి

డుంబ్రిగుడ మేజర్ న్యూస్:-భారతీయ జనతా పార్టీ అధికార పాలన కేంద్ర ప్రభుత్వంతోనే గిరిజన గ్రామాలు అభహవృద్ధి చెందుతాయని భాజపా మండలశాఖ అధ్యక్షుడు కిరసాని రమేష్ అన్నారు. మండలంలోని కితలంగి పంచాయతీ గాంధ గ్రామంలో ఆ పార్టీ నాయకులు సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజనులు వ్యవసాయంతో వృద్ధి చెందాలనే ఆకాంక్షతో పీఎంకిసాన్ పథకంతో ఆదుకుంటుందన్నారు. పేద గిజనులకు సొంతింటి కలను సాకారం చేసుకునేలా గృహాలను మంజూరు చేస్తుందని చెప్పారు. మారుమూల గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందడానికి శాశ్వత రోడ్ల నిర్మాణాలను చేపడుతుందన్నారు. ఈ తరుణంలో రాబోయే ఎన్నికల్లో భాజపాకు ఆదరించి మోదిని ప్రధానమంత్రిని చేయాలని ఆయన కోరారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు భాజపా చేరారు. అరకు అసెంబ్లీ కో-కన్వీనర్ బలరాం, బీజేఎంవై జిల్లా ఉపాధ్యక్షుడు సద్దు, మండల ఉపాధ్యక్షుడు మహేంద్ర, యువమోర్చ మండల నాయకుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.